మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 8

# అమరవీరులకు నివాళులర్పించిన కలెక్టర్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా అమరులైన వారి స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.అర్.ఓ కె.వి.వి.రవి కుమార్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు.

# జిల్లా ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు గంటల పాటు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముందుగా ఆస్పత్రిలోని పీపీ యూనిట్ కి వెళ్లి ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్, వాక్సినేషన్ గురించి మెడికల్ అధికారి బాలాజీ ని అడిగి తెలుసుకున్నాను. తర్వాత బ్లడ్ బ్యాంక్ లో నిల్వ ఉన్న రక్త నిల్వల రిజిస్టర్లను పరిశీలించి, బ్లడ్ బ్యాంకులో ఎంతమంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బ్లడ్ ప్యాకెట్లను చూసి, ఏ ఏ బ్లడ్ గ్రూప్ రక్తం అందుబాటులో ఉందని అడిగారు. కాల పరిమితి దాటిన వాటిని ఉపయోగించ వద్దని ఆదేశించారు. ప్లేట్ లెట్ల ప్యాకెట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ తీసే విభాగంలో యంత్రాన్ని చూసి పని చేస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔట్ పేషంట్ విభాగంలో రోజుకు ఎంతమంది రోగులు వస్తుంటారని కంప్యూటర్ లో రోగుల పేర్లను చూశారు. ఇన్ వార్డుకి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. బెడ్లపై దుప్పట్లను ఎప్పటికప్పుడు మార్చాలని అక్కడి సిబ్బందికి సూచించారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును, ఎక్స్ రే, ఐసిటిసి విభాగాన్ని చూశారు. అలాగే వెనక వైపు గల మెటర్నటి వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు. చివరగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ మోహన్, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా నారాయణ పేట మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రిని సందర్శించినప్పుడు జిల్లా ఆసుపత్రిలోని 8 విభాగాలను మెడికల్ కళాశాల కింద అంతస్తులోకి మార్చే విషయంపై చర్చించారు. అయితే ఆసుపత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు ఎవరిపై పడుతుందోనని భయాందోళన పరిస్థితి నెలకొందని, ఆస్పత్రి భవనం మరమ్మతు పనులు చేసే వరకు మెడికల్ ఆసుపత్రిలోనే అన్ని విభాగాలను మార్పు చేసి ఇక్కడ మాత్రం ఏం సీ హెచ్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ విభాగాన్ని కొనసాగించాలని వైద్యులు మోహన్, మల్లికార్జున్ కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ ముందుగా ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆదేశాలను అమలు చేయాలని, మరమ్మతు పనులకు ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని సూచించారు. అయితే మెడికల్ కళాశాల పర్యవేక్షణలోనే ఆసుపత్రి నడుస్తోందని, ఇంకా టెకెన్ ఓవర్ కాలేదనే విషయాన్ని వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని అంశాలతో ఒక నివేదిక తయారు చేసి ఇవ్వాలని సందర్భంగా కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. అంతకు ముందు ఉదయం మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలను కలెక్టర్ పరిశీలించారు

# బాపూజీ స్ఫూర్తితో కుష్టు వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని.. పౌష్టికాహారాన్ని అందిస్తాం

## - బాపూజికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారతదేశ స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఎన్నో సత్యాగ్రహాలు, పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన పూజ్య బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలక్టర్ మాట్లాడుతూ బాపూజీ కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపించే వారని, కుష్టు వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుంది కానీ ఇది ఒకరి నుండి ఒకరికి సంక్రమించదని వారి పట్ల సమాజంలో ప్రేమ అభిమానం చూపించాలని బాపూజీ ప్రచారం చేసి వారికి ఆశ్రయం కల్పించారన్నారు. అందుకే మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా సైతం పాటిస్తామని తెలియజేశారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ధాన్యం కిట్లను కలెక్టర పంపిణీ చేశారు. ఐ.డి.ఒ.సిలోని సిబ్బంది అందరితో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు.నా కుటుంబంలో లేదా పొరుగువారిలో వారిలో లేదా సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి, వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించనప్పుడు తెలియక పోయినట్లైతే, లేదా కుష్టువ్యాధి కారణంగా కనిపించే అంగవైకల్యము ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహిస్తానని మరియు వారి -నివాసానికి సమీపంలో ఉన్న ఏదైన ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలిస్తానని మహాత్మాగాంధీ గారి వర్ధంతి రోజు కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను.నాసొంత కుటుంబం సభ్యుల లాగా భావించి, వారికి నేను ప్రేమతో చికిత్స చేస్తానని మరియు ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టువ్యాధి పూర్తిగా నయమవుతుంది. సత్వర చికిత్స వలన అంగవైకల్యాలను నివారించవచ్చు. మరియు కుష్టువ్యాధి సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు. కుష్టువ్యాధికి సంబంధించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చేస్తాను. మహాత్మగాంధీ కలలు కన్న విధంగా, సమీప భవిష్యత్తులో కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్య అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

## - నియోజకవర్గంలో25 అంగన్వాడి.. 23 ప్రభుత్వ పాఠశాలలకు.. రూ 1 కోటి ఎనిమిది లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకత చొరవతో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 25 అంగన్వాడి కేంద్రాలకు, 23 ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూపాయలు 1 కోటి 8 లక్షల 50 వేలు మంజూరయ్యాయి. అంగన్వాడి కేంద్రాలలో, పాఠశాలలో నెలకొన్న వివిధ అత్యవసర సమస్యలను పరిష్కరించుకునేందుకు ఒక్కో అంగన్వాడి కేంద్రానికి 2 లక్షల 50 వేలు, పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గాను ఒక్కో పాఠశాలకు 2 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ గురుకులాల తో పాటు అన్ని వసతులుహాలలో ఉండే విద్యార్థులందరికీ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేసిందని ఆయన అన్నారు రానున్న కాలంలో ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేయడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలను నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టిందని వీటిని నిర్మాణంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యాబోధన జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు

# అంగరంగ వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## - ధ్వజారోహణలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు - ఫిబ్రవరి మూడో తేదీ అమ్మవారి నిజరూప దర్శనం





**అలంపూర్ మేజర్ న్యూస్:** 18 అష్టదశ శక్తి పీఠాలలో ఏకైక శక్తి పీఠంగా తెలంగాణ రాష్ట్రంలోని విరాజిల్లుతున్న ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం రోజు ప్రారంభం అయ్యాయి. అలంపూర్ పుణ్యక్షేత్రంలో వెలసిన జోగులాంబ దేవి అమ్మవారు దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుండడం చాలా సంతోషకరమని తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు జరుగుతున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా దేవాలయ అధికారులు చేపడుతుండడం ఆలయాలకు వచ్చే భక్తులకు అనేక సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలు అమ్మవారిని స్వామివారిని దర్శించుకునే విధంగా సకల ఏర్పాట్లను చేయడం ఎంతో సంతోషకరమని భక్తులు తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల మూడవ తేదీ అమ్మవారి నిజరూప దర్శనానికి శ్రీ తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్రల నుండి భక్తులు అధిక సంఖ్యలో తల్లి వస్తారని ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి నిజరూప దర్శనం చూడడానికి ఖమ్మం ముక్కులను తీర్చుకోవడానికి భక్తులు లక్షలాదిగా ఫిబ్రవరి మూడో తేదీ వస్తారని భక్తుల దర్శన ఏర్పాట్ల కొరకు అని సౌకర్యాలు కల్పించడం జరిగిందని పాలకమండలి కమిటీ సభ్యులు ఆలయ అధికారులు తెలిపారు. ఇందు మూలముగా సమస్త ప్రజలకు, భక్తులకు తెలియ చేయునది ఏమనగా 30.01.2025 గురు వారము నుండి 03.02.2025 సోమవారము వరకూ నిర్వహించనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సముల ప్రారంభోత్సవ కార్యక్రమములలో భాగంగా 30.01.2025 గురు వారము నాడు ఉదయం 8-00 గంటల నుండి శ్రీ స్వామి వారి ఆనతి స్వీకరణ, ఋత్విక్ వరుణము, మహా కలశ స్థాపన మొదలైన కార్యక్రమములు, సాయంత్రం 6-00 గంటలకు

మిగతా 2లో

## అంగరంగ వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ధ్వజారోహణము కార్యక్రమము నిర్వహించబడును. అలాగే 03.02.2025 సోమవారము నాడు ఉదయం 8-00 గంటల నుండి మహా పూర్ణాహుతి, శ్రీ జోగులాంబ అమ్మవారి నిజ రూప దర్శనం, సహస్ర ఘటాభిషేకం, సాయంత్రం 4-00 గంటలకు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల శాంతి కళ్యాణోత్సవం నిర్వహించబడును. ధ్వజారోహణంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు : గురువారం రోజు అష్టాదశ శక్తిపీఠాలలో శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో సాయంకాలం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి రావడంతో వారికి ఆలయ పాలకమండలి ఆలయ అర్చకులు ఈవో .పురేందర్ కుమార్ ఎమ్మెల్యే కు పూర్ణకుమంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. సాయంకాలం స్వామివారి అనతి స్వీకరణ రుత్విక్ మరణం మహా కలశ స్థాపన మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అమ్మవారి ఆలయంలో ధ్వజారోహణం నిర్వహించారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**వెల్దండ. మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో సాగరి కోట సమీపంలో రజక కులస్తుల ఆరాధ్య దైవమైన మడేల్లయ్య దేవాలయ నిర్మాణానికి గురువారం రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల మాత్రలతో ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. త్వరలో గుడి నిర్మాణ పనులు చేపట్టి భక్తులకు గురిని అందుబాటులోకి తీసుకురా నున్నట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలను వారు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, విజేందర్ రెడ్డి ,లాయర్ కృష్ణయ్య, నక్కెర కంట శ్రీనివాసులు, తాటికొండ కృష్ణారెడ్డి, కురిమిద్ద యాదగిరి, రజక సంఘం అధ్యక్షులు రవి. రేవెల్లి శ్రీనివాసులు, ఏ శ్రీను, బాలస్వామి, భిక్షపతి, సత్యనారాయణ, రాజు, లక్ష్మీ నారాయణ, రమేష్, శ్రీశైలం వెంకటయ్య, సాయి ,రాజు, మల్లేష్, బాలరాజు, వెంకటయ్య, మస్తాన్, రాఘవేందర్ , రాజు రాజేష్, రాజీవ, సాయి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకలు




**కృష్ణ మేజర్ న్యూస్** మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి 62వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మండల బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ చేగుంట వై.శివప్ప, మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, బీఆర్ఎస్ నాయకులు భీమ్, బసన్న గౌడ, క్షీరలింగప్ప, దేవేంద్రప్ప, రవి , చెన్నయ్య గౌడ్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియోను ప్రారంభించిన దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనిధర్పల్లి గ్రామంలో యువ నాయకులు రాజేందర్ రెడ్డి యొక్క"శ్రీ లక్ష్మి ఫోటో స్టూడియో"ను గురువారం జిల్లా మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు ,ధర్పల్లి గ్రామ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే : డాక్టర్ వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో టి జి మార్క్ ఫెడ్/నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మండలాల కంటే నర్వ మండలంలో వ్యవసాయ సాగు ఎక్కువ ఉందని ఎమ్మెల్యే అన్నారు. నర్వ మండలంలో 9500 ఎకరాల కంది సాగు విస్తీర్ణం ఉందని తెలిపారు. ఒక్క ఎకరానికి మూడు కింటలు 30 కేజీలు మాత్రమే తీసుకుంటామని పిఎసిఎస్ చైర్మన్ తెలపగా, ఎమ్మెల్యే గారు ఒక్క ఎకరానికి ఆరు కుంటలు తీసుకునేటట్లు ప్రయత్నం చేస్తానని అన్నారు. అన్ని మండలాల కంటే నర్వ మండలంలో ఎక్కువ కొనుగోలు జరుగుతుందని, కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు 7550/- రూపాయాలకు కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని నర్వ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిద్దాం

**- గిరిజన ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర నారాయణ - బాలానగర్‌లో టీజీయుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం బాలానగర్ మండల అధ్యక్షుడు కొర్రా నారాయణ సూచించారు, గురువారం బాలానగర్ మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయ ఆవరణలో గిరిజన ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్ మరియు డైరీని స్థానిక విద్య అధికారి శంకర్ మరియు తోటి గిరిజన ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు , ఈ సందర్భంగా కొర్ర నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని భవిష్యత్తులో మంచి స్థానాలకు ఎదగాలంటే విద్య ఎంతో అవసరమని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలనీ ఆయన కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి బాయి , బాలు నాయక్, శివరామ కృష్ణ, శ్వేత , ఉషారాణి , దీప్లా నాయక్ , యాదయ్య , కమల , సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆరెస్ నాయకులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణంలోని చౌరస్తాలో గాంధీ విగ్రహానికి 420 హామీలతో కూడిన వినతిపత్రాన్ని బిఆరెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హామీల పట్ల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల వల్ల అధికారంలోకి వచ్చాము కానీ ఇప్పుడు అవి నెరవేర్చలేకపోతున్నామని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ వైపు మొగ్గు చూపుతున్నారని స్వయంగా వాళ్లే చెప్పారని తెలిపారు. గత బిఆరెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారానే ఇంత అభివృద్ధి జరిగిందని ఇప్పటి వరకు మీ ఎమ్మెల్యేలకు ఎన్ని నిధులు విడుదల అయ్యాయో అవి ఎక్కడ ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని చెప్పారు. ముందుగా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, కొండారెడ్డి, గాడిల ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు బాబు రెడ్డి , అయ్యన్న, ఆకుల శ్రీను, శ్రీనుజీ, గంగాధర్, నెహ్రూ, సత్యం యాదవ్, చాపల భాస్కర్, హోటల్ రాజు, బక్క గోవర్ధన్, నక్కల శాంతన్న, జంగిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండు మాల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమల్ మండల కేంద్రంలో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణానికి కొడంగల్ తాలూకా కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిలు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం గుండుమాల్ మండల కేంద్రంలో 8.80 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు అదనపు తరగతుల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. కొత్త గ్రామపంచాయతీ భవనంలో తాత్కాలికంగా ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించి ఎంపీడీవో గా వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారికి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రం రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తుమ్ భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మధుకర్ రావు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి,కోస్గి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బెజ్జు రాములు,మాజీ జెడ్పిటిసి ప్రకాష్ రెడ్డి,గుండుమాల్ మండల తహశీల్దార్ భాస్కర్ స్వామి, కోస్గి ఎంపీడీవో శ్రీధర్, ఏఈలు విలోక్,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దిభీములు మరియు డైరెక్టర్ దేవేందర్ అంజిరెడ్డి నాయకులు రవీందర్ రెడ్డి, అంజి యాదవ్, బద్రి రవి, జహీరుద్దీన్, బాలప్ప, వెంకట్రామరెడ్డి,తుడుం శ్రీనివాస్ మాస్టర్ శీను,మేకల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మరియు సన్నకారు బీద రైతులకు వ్యవసాయ పనిముట్ల పరికరాల పంపిణీ



**హన్వాడ మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ వారు గత నాలుగు సంవత్సరాల నుంచి హన్వాడ మండలంలోని వివిధ గ్రామాలలో తమ యొక్క విధులు నిర్వహిస్తున్నారు, దీనిలో భాగంగా కారం తండా మరియు రాము నాయక్ తండా గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు అదే విధంగా సన్నకారు రైతులకు కేవలం రెండు వందలకే నాలుగు రకాల పనిముట్లను పంపిణీ చేయడం జరిగింది ఒక్కో వ్యక్తికి ఒక గడ్డపార, ఒక గంప, ఒక సెల్కే పారా, ఒక చేతి లీడర్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఐసిఐసిఐ ప్రతినిధులు ప్రకాష్ రాయుడు, జుట్ల రవికుమార్ గ్రామ పంచాయితీ కార్యదర్శులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలు సన్న కారు రైతులు ఈ యొక్క పనిముట్లను స్వీకరించి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ పనిముట్లను అందించినటువంటి ఐసిఐసిఐ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రెడ్డి కోటేశ్వరరావు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి కోటేశ్వరరావు గురువారం అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు గురువారం ఉదయం 11:00 గంటలకు మన లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. కోటేశ్వర రావు అచ్చంపేట క్లబ్ విజిటింగ్ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులచే ఏర్పాటు సమావేశంలో పాల్గొన్నారు. లేనిటి పౌండేషన్ అనాథ ఆశ్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. అనంతరం లయన్స్ డాక్టర్ లింగారెడ్డి శ్రీవాణి హాస్పిటల్ లో వృద్ధులకు జరిగే కంటి పరీక్షలు నిర్వహించారు.శ్రీ పోతులూరి వీర బ్రహ్మం గారి మఠంలో వాటర్ ట్యాంక్ వితరణ చేశారు. పట్టణంలోని బాలసుబ్రమణ్యం విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఉమామహేశ్వర టెంపుల్ డైరెక్టర్ వినోద్, రమేష్, గణపతి, నరేష్, వెంకటేష్, నరసింహ సార్, విద్యార్థులు పాల్గొన్నారు

## దేవాదాయ శాఖ మంత్రిని ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఈ నెల 30 వ తేది నుంచి ఫిబ్రవరి 3 వ తేది వరకు జరగనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు మరియు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహా శివరాత్రి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర,అటవీ శాఖ మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ని పాల్గొనాలని ఏఐసీసీ ,కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ మరియు ఆలయ ప్రధానార్చకులు డిండిగల్ ఆనంద్ శర్మ ఈవో పురేందర్ కుమార్ అమ్మవారి ఆలయ అర్చకుడు విక్రాంత్ శర్మ లు అన్నారు . గురువారం రోజు హైదరాబాదులోని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నివాసంలో వీరు కలిసిఆమెకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు,మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ,ఆలయ అర్చ్చక బృందం . తదితరులు పాల్గొన్నారు.

## యంపిటిసి డ్రాఫ్ట్ పబ్లికేషన్స్ పై నేడు అభ్యంతరాల స్వీకరణ



**లింగాల,మేజర్ న్యూస్:** రాబోయే యంపిటిసి ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు డ్రాఫ్ట్ పబ్లికేషన్స్ ను రూపొందించినట్లు యంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం పది ఎంపిటిసిలు ఉన్నాయని వెల్లడించారు. వల్లబాపూర్, సురాపూర్, కోమటి కుంట,అంబటి పల్లి-1, అంబటి పల్లి- 2, అప్పాయిపల్లి, లింగాల-1, లింగాల-2, రాయవరం, దారారం ఉన్నాయని తెలిపారు.ఎంపిటిసి లకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని ఏమైనా అభ్యంతరాలు ఉంటే నేడు (శుక్రవారం)సాయంత్రం ఐదు గంటల లోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికను అందిస్తామన్నారు.

## తహశీల్దార్‌కి వినతి పత్రం ఇచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం మండల తహసీల్దార్ ఉలువల సుధాకర్ రెడ్డికి ఉపాధిహామీ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ సమీక్ష సమావేశంలో ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.మా జీతాలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు.పాల బిల్లులు,పిల్లల చదువుకు ఫీజులు,బ్యాంకులో తీసుకున్న అప్పులు,వంటి సమస్యలు ఉన్నాయని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ,కనీసం రోజువారి ఖర్చులకు కూడా అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులు కావాలి - డిఇఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర పోషిస్తుందని, ఉన్నత విద్యాల ఎంపిక తోపాటు కెరీర్కు ప్రతి విద్యార్థికి మొదటి మార్గదర్శి ఉపాధ్యాయునిగా, విషయ పరిజ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా విద్యార్థుల జీవితానికి అవసరమైన కెరియర్ గైడెన్స్, నైతిక విలువలను కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కౌన్సిలింగ్, కెరియర్ గైడెన్స్ పై 150 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ తరగతులను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన ఉపాధ్యాయుల ఉద్దేశించి డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు కౌన్సిలింగ్, కెరీర్ గైడెన్స్ చాలా అవసరం కాబట్టి, కెరీర్ గైడెన్స్ తో విద్యార్థులు విజయవంతమైన జీవితాలకు దారితీసే సంతృప్తికరమైన కెరీర్‌లను నిర్మించేలా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డైట్ కళాశాల లెక్చరర్ లక్ష్మణ్, కెరియర్ గైడెన్స్ రాష్ట్రస్థాయి శిక్షకులు శోభారాణి ,ఖలీలుల్లా, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, శోభారాణి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ప్రతి ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ నుండి ఒక్కో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుడు మొదటి రోజు నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలి - ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత నియమాల మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరుతూ మండల కేంద్రంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ నడిపే వాళ్ళు కచ్చితంగా సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, చిన్న పిల్లలకు వాహనాలను అప్పగించరాదని కోరారు. రోడ్డు నియమాలను పాటించి మీరు క్షేమంగా మీ కుటుంబాలను క్షేమంగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధీర్ , పోలీస్ సిబ్బంది , పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభిప్రాయం లేకుండా తవ్వుతున్న మైనింగ్‌ను వెంటనే ఆపాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్.**



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని మైలారం గ్రామంలో గ్రామ ప్రజల అనుమతి లేకుండా గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ చేయకుండానే మైలారం మైనింగ్ తవ్వకాలు చేపట్టడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెంటనే మైనింగ్ తవ్వకాలను ఆపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ రెడ్డి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశా నాయక్ మాట్లాడుతూ బల్మూర్ మండలంలోని మైలారం గ్రామంలో తవ్వుతున్న మైనింగ్ వెంటనే ఆపాలని గత మూడు నెలల నుంచి గ్రామ ప్రజలు గ్రామాలలో ఆందోళన పోరాటాలు చేస్తున్న పోలీసుల సహకారంతో గ్రామ ప్రజల పైన నిర్బంధాలను విధించి మైనింగ్ తవ్వకాలు చేపట్టడం సరైనది కాదని, వెంటనే ఆపాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఆ గ్రామ ప్రజల అనుమతి లేకుండానే 2004 సంవత్సరంలో ఉమ్మడి సర్పంచ్ ఉన్నప్పుడు ఇచ్చిన అనుమతుల లెటర్ ను చూపుతూ మైనింగ్ తవ్వకాలు చేపట్టడం సరైనది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ ప్రజలకు అభిప్రాయం మేరకే మైనింగ్ చేపట్టాలని, గ్రామ ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పుడు బలవంతంగా మైనింగ్ చేపట్టడం రాజ్యాంగ అభివృద్ధి ప్రజల అభిప్రాయము తీసుకొని ఆ తర్వాతనే చేపట్టాలని వారు కోరారు. గ్రామ ప్రజలు మైనింగ్ చేపట్టొద్దని నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తూ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని పెట్టిన కేసులను ఎత్తివేయాలని రాజ్యాంగం ప్రకారం మైనింగ్ వ్యతిరేకంగా ఉద్యమాలు చేసుకునే అవకాశం కల్పించాలని వారు అన్నారు. మైలారం మైనింగ్ తోవ్వుతున్న గుట్ట గ్రామానికి ఆనుకొని ఉండటం వలన గ్రామంలో ఉండే పశువులు మేకలు గొర్లు గుట్టపైనే మేపుకుంటారని గుట్టను ధ్వంసం చేస్తే గ్రామ ప్రజల యొక్క పశువులను ఎక్కడ మేపుకోవాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామానికి అనుకొని ఉన్న అటవీలో ఫారెస్ట్ అధికారులు కట్టెపుల్ల కూడా ఎత్తనివ్వరని అటువైపు కన్నెత్తి చూస్తే ఫారెస్ట్ అధికారులు కేసులు పెట్టి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. మైలారం గుట్టపైన లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చెన్నకేశవుల స్వామి టెంపుల్ ఉన్నాయని నిరంతరం గ్రామ ప్రజలు ప్రతి సంక్రాంతి పండుగకు శివరాత్రికి పండగలాగా జరుపుకుంటారని అట్లాంటి దేవాలయాలను ధ్వంసం చేసే హక్కు ఎవరిచ్చారని గ్రామ ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేయడం మానుకోవాలని ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన మైనింగ్ తవ్వకాలు వెంటనే ప్రభుత్వం ఆపి గుట్టను రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను చైతన్యం చేసి ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బల్మూర్ మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకురాలు నిర్మల, సయ్యద్, శివకుమార్,బి. రాములు, తదితరులు ఉన్నారు.

## హామీల అమలు నెరవేరేనా.. - గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడి వినతి పత్రం అంధించిన బిఆర్ఎస్ నేతలు



**కోస్గి మేజర్ న్యూస్:**తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయిన హామీలు అమలు కాకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని రామాలయం చౌరస్తాలోని మహాత్ముడి విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సిములు, సాయిలు, మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 30 నాటికి 420 రోజులు పూర్తిచేసుకున్న ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ తో డ్రామాలడుతున్నారని అన్నారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పిన నేటివరకు హామీలు అమలు కాకపోవడం విడ్డురమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, రాష్ట్ర ప్రభుత్వనికి హామీలను అమలు చేసే బుద్ధి ఇవ్వాలని మహాత్మా గాంధీకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోనేరు సాయప్ప, మాజీ వైస్ ఎంపీపీ సాయిలు, రాజశేఖర్ రెడ్డి,తూమ్ మాధవరెడ్డి, అనంతయ్య, సాయప్ప, మాజీ కౌన్సిలర్ అంజయ్య,మాజీ సర్పంచ్ బాలరాజ్, చెన్నకేశవులు,నవీన్ యాదవ్, బిచ్చప్ప,వెంకట్ రాములు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



**కోస్గి మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. గురువారం అరబిందో ఫార్మా వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు తరగతుల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదనోపాధ్యాయుడు రామకృష్ణ రెడ్డి, ఎంఈఓ శంకర్ నాయక్,సింగల్ విండో చైర్మన్ తుమ్ భీమ్ రెడ్డి,కోస్గి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బిజ్జు రాములు, కోస్గి ఎంపీడీవో శ్రీధర్,తుడుం శ్రీనివాస్, ఇద్రిస్,దోమ రాజేశ్వర్, మాస్టర్ శీను,మేకల రాజేష్,టెంట్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి పై చర్యలు తీసుకోవాలి
## డీఎస్పీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండల రిపోర్టర్ అశోక్ రెడ్డి పై ఉరుకొండ పేట గ్రామానికి చెందిన అధికార పార్టీ నేత ముచ్చ నర్సిరెడ్డి నానా బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడని గురువారం డిఎస్పి వెంకటేశ్వర్లు, ఊరుకొండ పోలీస్ స్టేషన్ లో జర్నలిస్టులతో కలిసి అశోక్ రెడ్డి ఫిర్యాదు చేశారు, తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడమే కాకుండా ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడి నానా బూతులు తిట్టిన నర్సిరెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అశోక్ రెడ్డి పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో శివాలయం దగ్గర శివ శక్తి పీఠం ఆధ్వర్యంలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణం, మహా పూజ అంగరంగ వైభవంగా జరిగింది. శివుడు సృష్టి, స్థితి, లాయకారుడని ఈ జగత్తును మొత్తం కాపాడుతూ ఎవరు ఏమి అడిగిన ఇస్తూ భక్తుల కోరికలు నెరవేరుస్తూ అందరికి ఆశీర్వాదలు ఇస్తున్నారు. శివాలయ ప్రాంగణం మొత్తం ఓం నమఃశివాయ మంత్రం తో మారుమోగింది.ఈ కార్యక్రమం లో అర్చకులు శివ కుమార్ స్వామి, నారాయణ స్వామి, రవీందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, నరేష్ రెడ్డి, సదానందం, నవీన్ రెడ్డి, శివ స్వాములు, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు మొదలగు వారు పాల్గొన్నారు.

## వారియర్స్ డీటెయిల్స్ అకాడమీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**మాగనూరు మేజర్ న్యూస్..** మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోడైరెక్టర్ ఎం .ఆంజనేయులు, చైర్మన్ లయన్ రవికుమార్ గౌడ్, పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై .జనార్దన్ రెడ్డి సౌజన్యంతో 8వ ,9వ, 10వ తరగతి విద్యార్థులకు అగ్ని వీర్, సోల్జర్ ,నర్సింగ్ అసిస్టెంట్, ట్రెడ్మెన్ ,నేవీ, ఎయిర్ ఫోర్స్, ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ క్యాలెండర్, పారామిలిటరీ, తదితర రంగంలో ఉన్నా అవకాశాల గురించి వివరించి విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు సరైన మార్గం వెళ్లేందుకు వారియర్స్ డిఫెన్స్ అకాడమీ నారాయణపేట వారు ఎల్లవేళలా ఉండి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ రాకేష్, వెంకటేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్.పీ డి. జానకి నేతృత్వంలో మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, బాలికల రక్షణ (షీ టీం) అంశాలపై గురువారం జిల్లా పోలీసు శాఖ టి.జి.ఎన్.ఏ.బి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల మోసాలు బాలికల రక్షణ (షీ టీం) పై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డి. జానకి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. 100 మంది ఎన్సీసీ విద్యార్థులు, 700 మంది కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, మన దేశ ప్రగతికి ఇది ఒక ప్రధాన అడ్డంకిగా మారుతుందని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలు వందనాలు జీవన రక్షణ రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందని వివరించారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అజ్ఞాత లింకులు క్లిక్ చేయడం, ఓటీపీలు షేర్ చేయడం వ్యక్తిగత సమాచారం తెలియజేయడం వంటివి ప్రమాదకరమని, ఇటువంటి నేరాలు ఎదురైతే తక్షణమే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అమ్మాయిలు తమ భద్రతను చిన్న విషయంగా భావించకూడదని, ఎవరైనా వేధిస్తే వెంటనే మీ దగ్గరలోని పోలీసులకు లేదా జిల్లా పోలీసు హెల్ప్‌లైన్ నంబర్ 8712659365 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నార్కోటిక్ డిఎస్పీ ఎన్.బుచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల ప్రకారము జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో మాదకద్రవ్యాల వాడకం పై ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా చేయాలనే ప్రయత్నంలో టీ.జీ.యన్.బి ఆధ్వర్యంలో లోకల్ పోలీసుల సహకారంతో మాదకద్రవ్యాల వాడకం వాటి పర్యావసరం గురించి యువతలో చైతన్యం తీసుకురావడానికి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ట్రాఫిక్ డిఎస్పీ సుధర్శన్, డి.సి.ఆర్.బి డిఎస్పీ రమణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జి. మోహన్ బాబు, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పాయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, భరోసా ఇంచర్జి విమెన్ ఎస్.ఐ సుజాత, కళాశాల ఇతర అధ్యాపకులు, ఎం.సుధీర్ కుమార్, ఏ.సి.సి ఆఫీసర్, షీ టీం సిబ్బంది, పోలీసు కళాబృందం సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది, ఎన్సీసీ క్యాడెట్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలి

### -నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా మాయ మాటలతో మభ్యపెట్టి పభం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగి ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎన్నికల మ నందు అధికార దాహంతో 420 హామీలు గుప్పించి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులు హామీలన్ని గాలికి వదిలేశారని ఏద్దేవా చేశాడు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రూ.4 వేల ఫించన్, రూ.15 వేల రైతు భరోసా, మహాలక్ష్మి కింద రూ.2500, తులం బంగారం, ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని ప్రతి ఒక్కరికి రూ.12 వేలు వెంటనే అమలు చేసి చిత్తశుద్ధి నిరుపించుకోవాలని అన్నారు. అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అరకోర పథకాలను అమలు చేసి చేతులు దులుపుకోవడం ప్రజలు గమనిస్తున్నారని రాబోయ్యే స్థానిక ఎన్నికల్లో ఓటు ద్వారానే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి. మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తిని తిరుపతి రెడ్డి, రాదా తిరుపతి రెడ్డి, సురభి శేఖర్ రావు, మాజీ సర్పంచులు వంశీ నాయక్, అల్లోజీ, లింబ్యానాయక్, మాజీ కోఆప్షన్ జహంగీర్, చంద్రారెడ్డి, ఐల రవీందర్ రెడ్డి, ఐల రవీందర్ రెడ్డి, శ్రీశైలం, రాజేందర్ గౌడ్, రాజు నాయక్, అనిల్ గౌడ్, సాకలి శ్రీను. సుదర్శన్ రెడ్డి, వాసిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పాలెం వెంకన్న ఆలయం అభివృద్ధి కోసం నిరంతరం కృషి

### -పాలెం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఆలయ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేసిన తమ పూర్వీకులు చూపిన బాటలో నడిచి ఆలయ అభివృద్దే పరమావధిఆ పనిచేస్తానని ధర్మకర్తల మండలి చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి అన్నారు. మండలంలోని పాలెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ధరకర్తల మండలి చైర్మన్గా గురువారం ఆలయ ప్రాంగణంలో పదవి ప్రమాణస్వీకారం చేసి మాట్లాడారు. ఆలయ నిర్మాణ దాతలుగా దేవాదాయ శాఖ అధికారులు ధర్మకర్తల మండలి చైర్మన్ నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేయడంతో పాటు అందుకు సహాకరించిన కుటు ంబీకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు, దేవాదాయ శాఖ అధికారులు, కుటుంబీకుల సహాకారంతో ఆలయాని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చి మరో తిరుపతిగా తీర్చిదిద్దుతామన్నారు. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు నిధులు మంజూరు చేయించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సుమలత దంపత లు, మాజీ సర్పంచ్ దంపతులు లావణ్య నాగరాజు దంపతులు, మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి, ఈవో చిలుకూరు రంగారావు. మాజీ సభ్యులు గాడి సురేందర్ గందం వెంకటేశ్వర్లు, సొప్పరి బాలస్వామిలు, జగదీష్, రవీందర్ రెడ్డి, అర్చకులు రామానుజచార్యులు, చక్రపాణి, జయంత్, శుక్లాలు ఘనంగా సన్మానించారు.

## పాఠశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల తల్లిదండ్రులు డీఈవో ,పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ నాయకుడు కురువపల్లయ్య ఆందోళన
- విచారణ జరిపిన ఎంఈఓ డయల్ రాములు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కృష్ణవేణి ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థిని విరాట్ అనే విద్యార్థిని ,ఆ పాఠశాలకు మానస అనే ఓ ఉపాధ్యాయురాలు విచక్షణ రహితంగా తన ఇష్టం వచ్చినట్లు బెత్తంతో శరీరంపై కొట్టడంతో విద్యార్థినికి శరీరంపై వివిధ ప్రదేశాలలో గాయాలు అయ్యాయి. అభం శుభం తెలియని విద్యార్థిని చదువులు నేర్పించే ఉపాధ్యాయులు తన ఇష్టం వచ్చినట్లు బెత్తంతో బాధడంతో విద్యార్థిని తన యొక్క బాధను తల్లిదండ్రులకు చెప్పడంతో విద్యార్థినికి గాయాలు అయిన బాధను భరించలేని తల్లిదండ్రులు ఆక్రోషంతో జోగులాంబ గద్వాల డి ఈ ఓ మరియు ఐజ పోలీస్ స్టేషన్లో కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాల పై మరియు ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేశారు. కృష్ణవేణి స్కూల్లో చదువుతున్న విరాట్ అనే విద్యార్థినిపై పాఠశాల ఉపాధ్యాయురాలు మరియు పాఠశాలపై విచారణ జరిపిన ఐజ మండల విద్యాధికారి డయల్ రాములు విచారణ జరిపి జిల్లా అధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందని విలేకరుల సమావేశంలో తెలిపారు. విద్యార్థిపై ఉపాధ్యాయురాలు కొట్టడం చాలా తప్పని ఆమెపై చర్యలు తీసుకునే విధంగా జిల్లా డీఈవో కు నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఉన్నతమైనది



**మహబూబ్‌నగర్,మేజర్ న్యూస్:** ఎం.వి.ఎస్. ప్రభుత్వ ఆర్ట్స్ %డ%సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురువారం నాడు ' జర్నలిజం లో మౌలికాంశాలు ' అనే అంశం మీద రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్లోపన్యాసకులు, వీక్షణం పత్రికా సంపాదక మండలి సభ్యులు బి.సతీష్ రెడ్డి, సాక్షి టీవీ సీనియర్ జర్నలిస్ట్ హెచ్ . విజయ భాస్కర్ లు విచ్చేసారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన అనేక అంశాలను విద్యార్థులకు వివరించారు. అంతే కాకుండా విద్యార్థులతో వివిధ శీర్షికలతో వార్తలు వ్రాయించారు. తెలుగు శాఖాధ్యక్షులు డా.కె.కృష్ణమూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి, డా. బి. రవీందర్, డా. సురేష్, డా.సాంబశివ రావులతో పాటు తెలుగు విభాగ అధ్యాపకులు సుభాషిణి, డా. రాఘవేంద్ర రావు,డా.బి. స్వరూప, డా.స్వప్న భువకర్, గోవర్ధన్, మారెప్ప, జనార్ధన్, తేజస్విని లు పాల్గొన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం పాలమూరు పాలవెల్లి యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.

## ఎన్టీఆర్ అటానమస్ కళాశాల మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పి.జి అటానమస్ కళాశాలలోని డిగ్రీ ప్రథమసంవత్సరానికి చెందిన మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను పాలమూరు యూని వర్సిటీ వైస్ చాన్స్ లర్ డాక్టర్. జి.యన్. శ్రీనివాస్, మరియు రిజిస్ట్రార్ డాక్టర్. చెన్నప్ప , పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ చేతుల మీదుగా గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.రాజేంద్ర) ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. పద్మ అనురాధ, సుధాకర్రెడ్డి పాల్గొన్నారు.

## పదవి విరమణకు హాజరైన ఎమ్మెల్యే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని మాచారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు పదవీ విరమణ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములు దంపతులను పూలమాల శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజుల దేవి, పీఆర్టియు మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కౌన్సిలర్ చైతన్య చౌహాన్, బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మినాజుద్దీన్, మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేశం, మాజీ ఎంపీపి నిత్యానందం, పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి1న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** సేవాలాల్ సేన ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం వచ్చేనెల ఫిబ్రవరి1న,శనివారం ఉదయం10.30 గంటలకు కులకచర్ల మండలంలోని దాస్య నాయక్ తండాలో ఉంటుందని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ తెలిపారు.ఈకార్యక్రమం సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ ఆదేశాను మేరకు రాష్ట్ర నాయకులు నేనావత్ అజయ్ నాయక్ ఆధ్వర్యంలో,అన్ని కుల సంఘాల సమన్వయంతో విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని,కార్యక్రమానికి జిల్లా ప్రజలు భారీగా తరలి వచ్చి,కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని,లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులుహరి నాయక్,జడ్చర్ల అసెంబ్లీ ఇన్చార్జి కే.చందు నాయక్,సేన మండల నాయకులు వి.శ్యాం నాయక్,వి.శంకర్ నాయక్,కె.వెంకట్ నాయక్,కె.లస్కర్ నాయక్, వి.నారయణ నాయక్,బి.చందర్ నాయక్,వి.రమేష్ నాయక్,ఎస్.భాస్కర్ నాయక్, సేవాలాల్ సేన నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఉసురు పోసుకున్నది మీరు కాదా...

**- నేడు కమిటీల పేరుతో కహానీలు చెప్పడం కరెక్ట్ కాదు...!**
**- తీసుకున్న ఆ అప్పు అట్లాగే బ్యాంకులలో ఉన్న సంగతి మర్చిపోయారా..?**
**- కేవలం రైతుబంధు ఇస్తున్నామనే నెపంతో రైతులకు ఇచ్చే రాయితీలను ఎత్తివేలేదా....**
**- బిఆర్ఎస్ నేతల తీరుపై నిప్పులు చేరిగిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నదాతలకు సబ్సిడీతో ఇచ్చే స్ప్రిన్క్లర్ లేవు, డ్రిప్పు పైపులు లేవు, వేరుశనగ విత్తనాలు లేవు, వరి విత్తనాలు లేవు, రోటవేటర్ లేదు, కల్టివేటర్ లేదు, ఇట్లా రాయితీపై ఇచ్చే వాటన్నింటిని ఎత్తివేసిమేము రైతుబంధిస్తున్నామని టిఆర్ఎస్ నేతలు జబ్బలు చర్చుకున్నార నీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. బీ ఆర్ ఎస్ ఇచ్చిన రైతుబంధు కంటే రైతులకు రాయితీపై వ్యవసాయ ఉపకరణాలు విత్తనాలు, ఇచ్చి ఉంటే ఇంకెంతో మేలు జరిగేది ప్రధాన కాలువలకు బొక్కలు పెట్టి గ్రామ గ్రామానికి సాగునీరు అందించామని ఊదరగొట్టారు.. చివరకు వరి పండించొద్దని వరి వేస్తే ఉరి అని వరి ధాన్యం కొనుగోలు చేయమని, కేవలం సన్న రకాలే పండించాలని రైతులను నానా రకాలుగా ఇబ్బంది పెట్టారు మర్చిపోయారా. నాడు కౌలు రైతులకు రైతుబంధు కావాలని అడిగితే పోలీసులతో కొట్టించిన ఘనత మీది కాదా కొండలకు, గుట్టలకు, రోడ్లకు, వెంచర్లకు, పెట్రోల్ పంపు లకు అడ్డమైన వాటికి రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకున్నది మీరు కాదా ఎరువుల కోసం రైతులు లైన్లో నిలబడి గుండెపోటుతో మరణిస్తే సినిమా టికెట్ల కోసమైతే లైన్లో నిలబడలేరా ఇది అంతకన్నా కష్టమా అని మాట్లాడిన నీతిమంతులు నేడు వేదాలు వల్లించడం హాస్యాస్పదం అధికార మదంతో నాడు అధికారం కోల్పోయి కడుపు మంటతో నేడు రైతులను రెచ్చగొట్టడం తప్ప మీరు ఏమీ చేయలేరు అనేది అందరికీ అర్థం అయిపోయింది ఇందిరమ్మ రాజ్యంలోనేడు ఇందిరమ్మ రాజ్యంలో భారత దేశ చరిత్రలోనే నిలిచిపోయేలా ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో నిలిపివేసిన రాయితీ పనిముట్లను, రాయితీ విత్తనాలను, రాయితీ స్పింకులర్లను, రాయితీ డ్రిప్పు పైపులను ఇలా అన్నదాతలకు అందించే ప్రతి వాటిపై సబ్సిడీ అందజేస్తుంది నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది రేవంత్ సర్కార్ వ్యవసాయానికి, ఇంటికి.. వాడుకునే విద్యుత్తు పూర్తిగా ఉచితం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 వేల రైతు భరోసా పంట పెట్టుబడి భూమి లేని నిరుపేదలకు సైతం 12 వేల రూపాయల పంట పెట్టుబడి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నదాతలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కమిటీల పేరుతో %దీ=ూ% చేసే శవ రాజకీయాలకు తెలంగాణ రైతాంగం మోసపోయే పరిస్థితిలో లేరనీ ఎమ్మెల్యే మెగా రెడ్డి తన ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుకలు బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు**



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు వేల గొంతుకలు. హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని.ఎస్సీ వర్గీకరణ అంశాన్ని శాంతి భద్రతల సమస్యగా తీసుకొచ్చి అడ్డుకునేందుకు ప్రజా ప్రతినిధులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు- వేల గొంతులు.. భారీ ఆయుధ ప్రదర్శన మహాసభకు సంబంధించి గురువారం దేవరకద్ర మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు అనుకూలంగా ఉన్నాయని, సుప్రీంకోర్టు తీర్పు కూడా అనుకూలంగా వచ్చిందన్నారు. ఈ వర్గీకరణ ఫలితాలు మాదిగ బిడ్డలకు దక్కాలంటే తప్పనిసరిగా డప్పు సంకన వేసుకుని రావాలని కోరారు. లక్ష డప్పులను మోగించి కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక తీసుకొద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా 30 ఏళ్లుగా జరుగుతున్న సమయంలో ఎందరో మాదిగలు అమరవీరులయ్యారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అణువులు బాసిన అమరవీరుల వారి త్యాగాలను గుర్తు చేసుకొని 59 మాదిగ ఉప కులాల ప్రజలకు విద్యాపరంగా, ఉద్యోగులపరంగా జరుగుతున్న అన్యాయాలపై లక్ష డబ్బులు వేయి గొంతులు వినిపించాలన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభకు, మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బెలి ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోపి బాలరాజు, మాజీ ఎంపిటిసి జగన్, చెన్నప్ప, రామస్వామి, మెకానిక్ అంజి, ప్రదీప్, కుస్కిల రాజు, బాలరాజు, బంగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌లో భిన్నరుచుల సమ్మేళనంతో టేస్టీ ఫుడ్ ఫెస్టివల్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టిఆర్ మహిళా డిగ్రీ) ,పి.జి .అటానమీస్ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం"టేస్టీ ఫుడ్ పెస్టివల్-2025" పేరుతో సౌత్ ఇండియన్ వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధరకాల ఆహార పదార్థాలను స్టాల్స్ లో పెట్టడంతో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది వీటి రుచి చూశారు. విభిన్న ప్రదేశాల ఆహారపు అలవాట్లు, రుచులను తెలుసుకోవడానికి ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పి.జి కో. ఆర్డినేటర్ డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర) ప్రసాద్ మాట్లాడుతూ ,విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ ఇంకా అనేక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆఈ ఫుడ్ ఫెస్టివల్ లా పాల్గొన్న విద్యార్థినిల అన్నిరకాల వంటకాలను న్యాయనిర్ణేతలు అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్. యం.ప్రవీణ్ కుమార్, డాక్టర్. హరిబాబు, రుచి చూసి విజేతలను ప్రకటించడం జరిగింది. ప్రథమ బహుమతి షిరీన్ పాతిమా. యం.జడ్. సి. ఫైనల్ ఇయర్, ద్వితీయ బహుమతి సుమేరా. యం.పి. సి. యస్. ఫైనల్ ఇయర్, తస్లిమ్ యం. జడ్.సి. ఫైనల్ ఇయర్, తృతీయ బహమతి షబానా, నాజియా . బి.జడ్.సి ఫైనల్ ఇయర్ సమ్రాన్, ఐమన్ తో పాటు ఈ ఆహార వేడుకలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను కూడా ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మఅనురాధ, అమీన ముంతాజ్ జహాన్, మైక్రో బయాలజి విభాగాధిపతి డాక్టర్. జె. శ్రీదేవి, జంతుశాస్త్ర అధ్యాపకులు నసీమ్ భాను, శ్రీలత, ఆసియా బేగమ్, అదిబాతాజ్, వెంకటరమణమూర్తి, డాక్టర్. సి.హెచ్. శివప్రసాద్, కె.మల్లేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన



**కృష్ణ మేజర్ న్యూస్ :** దేశ, రాష్ట్ర రక్షణ శాఖలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని ముడుమల్, గుడేబల్లూర్ ,కృష్ణ ,కున్సి ప్రభుత్వ పాఠశాలలోని 8, 9, 10 తరగతి విద్యార్థులకు డైరెక్టర్ ఎం ఆంజనేయులు, చైర్మన్ లయన్ రవికుమార్ గౌడ్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి, సౌజన్యంతో విద్యార్థులకు అగ్ని వీర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్, నేవీ, ట్రేడ్మెన్, ఎయిర్ ఫోర్స్ ,ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ క్యాడర్, పార మిలిటరీ మొదలగు రంగాలలో ఉన్న అవకాశాల గురించి పూర్తిగా వివరించి అవగాహన కల్పించారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ నారాయణపేట వారు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మార్గ నిర్దేశంగా ఎల్లవేళలా అండగా ఉండి సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాల సద్వినియోగం చేసుకొని వివిధ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని భవిష్యత్తు లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ,కిషోర్ కుమార్ ,సంతోషి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, నల్లే శివరాజ్ ,రామకృష్ణ, ఉపాధ్యాయులు జి. రమేష్ ,డి అర్జున్, కుర్మన్న ,తిరుమల రావు, పి .శ్రీనివాసులు, చంద్రశేఖర్, రేణుక దేవి ,రేణుక, షాహిన్, రంగారావు, ఖాసీం ఆలీ, నరేందర్, నరసింహులు, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
31 జనవరి 2025

## కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెడికల్ ఆఫీసర్ కృష్ణకుమారి తెలిపారు గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా స్పర్శ కుష్టు వ్యాధి తో పోరాడుదాం కుష్టు వ్యాధిని గత చరిత్రగా మార్చేద్దాం అనే నినాదంతో సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పర్శ కుష్టు వ్యాధి ప్రచార కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించినట్లు తెలిపారు కుష్టు వ్యాధి మైకొ బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుంది అని వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని శరీరంపై స్పర్శ లేని మచ్చలు, చర్మంపై రాగి రంగు మచ్చలు లావుగా మారిన నొప్పితో కూడిన నరములు కాళ్లు లేదా చేతులు పాదాలు నరములలో ఎమ్మెల్యేగా అనిపించడం నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో ఉండటం కళ్ళు పూర్తిగా మూసుకో పోవడం చెవి తెమ్మలు మందంగా మారిపోవడం తెమ్మలపై బోడుప్పల్ ఉండటం కనిపిస్తే కుష్టు వ్యాధి లక్షణాలు కోసం స్వీయ పరీక్ష నిర్వహించుకోవాలని డాక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చాంద్ పాషా సిహెచ్ఓ సిద్ధ గౌడ డిపిఎమ్ఓ సంజీవరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డ్ సభ్యుడు బి. సుధాకర్ రెడ్డి మహబూబ్ నగర్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి చనిపోవడంతో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు అడ్డాకులలో సుధాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

## - హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధి




**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ప్రతి మనిషి జీవితంలో ఆధ్యాత్మిక భావన కూడా ఎంతో ముఖ్యమని, భగవంతుని చేరుకోవడానికి భక్తి మార్గమును అనుసరించాలని తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మ ప్రచార పరిషత్ మహబూ బ్ నగర్ జిల్లా శాఖ ప్రతినిధి భీమలింగం గౌడ్ అన్నారు. గత మూడు రోజులుగా అడ్డాకుల మండల పరిధిలోని చిన్నమునగల చెడ్ లో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో శ్రీమద్రామాయణం పై ఉపన్యాసము, హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీమద్ భగవద్గీత పై ఉపన్యాసము, భజనలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజాపరులను నిర్వాహకులు ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యుత్ శాఖ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలండర్ లను ఆ శాఖ ఎస్ ఈ పివి రమేష్ సంఘ నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ ఈ పీ వీ రమేష్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉద్యోగుల జీవోలు, సెలవులు , హక్కులు, చట్టాలతో డైరీ, క్యాలండర్ ల రూపొందించడం అభినందనీయమన్నారు. విధులపట్ల అంకితభావంతో పని చేయాలని, వృత్తిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గృహ జ్యోతి పథకాన్ని వినియోగదారులకు చేరేలా కృషి చేయాలని, కలిసికట్టుగా పనిచేస్తూ విద్యుత్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చూడాలని, ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సంఘ నాయకులు ఎస్ ఈ కి తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి.ఈ టీ నవీన్ కుమార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ తెలంగాణ స్టేట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, గంగాధర్, మహిళా ఉద్యోగులు, సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

## - వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన అధికారులు



**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మనోపాడ్ మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో ఉపాధ్యాయులకి విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐ అమృతవర్షిణి ఏఎంవీఐ సైదా మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు ట్రాఫి క్ నియమాలు పాటించి సహకరించాలన్నారు. జాగ్రత్తగా రోడ్డు దాటడం, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల వాహనాలు నడిపే వారు, రోడ్డుపై వెళ్లే వారు క్షేమంగా ఉంటారని చెప్పారు.రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. గుడ్ సమారిటన్ చట్టం అనేది అత్యవసర పరిస్థితిలో గాయపడిన వ్యక్తికి సహాయం అందించే ఏ వ్యక్తినైనా రక్షించే చట్టం అని వివరించారు. డ్రాయింగ్, వ్యాసరచన, రంగోలీ పోటీలు నిర్వహించారు. మొదటి మూడు విజేతలకు బహుమతులు అందించారు మరియు పాల్గొన్న వారందరికీ పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ అమృతవర్షిణి , ఏఎంవీఐ సైదా, ప్రిన్సిపాల్ అనురాధ,కానిస్టేబుల్ కృష్ణ కుమార్ , హెూమ్ గార్డ్ ఖాదర్ మరియు ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే గురించి తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె రాములు, మండల నాయకులు మలిశెట్టి వెంకటస్వామి, మాన్యానాయక్ లు బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. మండల కేం ద్రంలోని మండల కాంగ్రెస్ నాయకుడు కత్తె ఈశ్వర్ ఇంటి అవరణలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఒక్కటంటే ఒక్కటి డబుల్ బెడ్రూం ఇల్లు కాని, రేషన్ కార్డు కాని ఇవ్వలేదు కాని అదికారంలోకి వచ్చి ఏడాదైన కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం చేస్తానని. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ప్రగాల్భాలు పలికి అధికారంలోకి వచ్చి పదేళ్ళు పదవిలో ఉన్న కనీసం కన్నెత్తి చూడలేదని అన్నారు. రాబోయ్యే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వ్యాక్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తే బీఆర్ఎస్ నాయకుల చమడలు తీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాల్యానాయక్, నజీర్, కత్తి ఈశ్వర్, ముక్తార్, మాజీ సర్పంచ్ మీదె శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, బుచ్చన్న తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు కాలిన చెంచు బాలుడిని ఆదుకోవాలి : ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నల్లమల లోతట్టు ప్రాంతమైన పుల్లాయిపల్లి చెంచు గ్రామంలో ప్రమాద వశాత్తు చలిమంటలో పడి తీవ్రంగా కాలిన తోకల రాఘవేంద్ర ను ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు వెంటనే ఆదుకుని కాపాడాలని పౌరహక్కుల సంఘం నాయకులు జక్క బాలయ్య, బియ్యని వెంకటేష్, కులనిర్మూలన పోరాట సమితి నాయకులు ముద్దునూరి లక్ష్మీనారాయణలు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తోకల రవి, తోకల బాలమ్మల నాల్గవ సంతానమైన తోకల రాఘవేంద్ర (4) అనే చెంచు బాలుడు రాత్రి సమయంలో చలిమంట కోసం ఏర్పాటు చేసిన నెగడులో పడి కాలి, తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. ఆదిమ జాతి గిరిజన తెగకు చెందిన చెంచు కుటుంభమని అన్నారు.ఈ నెల 25 న తీవ్రంగా గాయపడిన తోకల రఘువేంద్రను ఆర్డీటి అంబులెన్స్‌లో మన్ననూర్ లోని ఆర్డీటి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి, అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం అచ్చంపేటలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. గత సంవత్సరం ఇదే విధంగా కొల్లాపూర్ ప్రాంతంలోని ముక్కిడి గుండం గ్రామానికి చెందిన తిరుగుడు మశమ్మ అనుమానాస్పదంగా తీవ్రంగా కాలిపోతే నాగర్ కర్నూలు జిల్లా ఏరియా ఆసుపత్రిలో పదిహేను రోజుల పాటు చికిత్స అందించిన తర్వాత, ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు పట్టించుకోక పోవడంతో ఆమె చనిపోయిందని గుర్తుచేశారు. గతంలో కూడా ఎండా కాలంలో అటవి ఫలసాయాల కోసం అడవి లోనికి వెళ్లినప్పుడు చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు జరిగి కొంతమంది చెంచు యువకులు ప్రభుత్వం పట్టించుకోక పోవడం వలన చనిపోయారని ఆరోపించారు .గాయాలపాలైన తోకల రాఘవేంద్రను వెంటనే నిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యసేవలు అందించి ఆ పసిబాలుడును ఆదుకుని ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఆ బాలుడి కుటుంబం చాలా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న, తరుణంలో వారి కుటుంబాన్ని ఆర్థికంగా కూడా ఆదుకోవాలి డిమాండ్ చేశారు.

## దళితుల భూమి కబ్జాకు యత్నం - మీడియా సమావేశంలో బాధితుడు చెన్నయ్య ఆవేదన



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మపురం , ఇప్పాలపల్లి గ్రామ శివారులో ఉన్న 31 గుంటల భూమిని అగ్రవర్ణాల వారు కబ్జా చేస్తున్నారని బాధితుడు రావులపల్లి చెన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొట్టకూటి కోసం తాను హైదరాబాదులో ఉంటున్నానని తెలిపారు.మా భూమి ధర్మపుర్ ఇప్పలపల్లి గ్రామంలో 207/1/1 సర్వే నెంబర్‌లో 31 గుంటల భూమి ఉన్నదనీ, అయితే ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి అనే వ్యక్తి ధర్మపూర్ సర్పంచ్ తో కలిసి తమకు ఎలాంటి సమాచారం లేకుండా తమ భూమిలో ఎర్రమట్టి నీ అక్రమంగా తరలించుకుని భూమిని ఏకంగా కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ల బాలరాజు మాదిగ సాహితం మాట్లాడుతూ తమ బావ చెన్నయ్య బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్తే దళితుడని కూడా కనికరం లేకుండా అగ్రవర్ణాలైనా మధుకర్ రెడ్డి భారత్ బెంజ్ టిప్పర్లు జెసిబి ద్వారా మా బావ యొక్క భూమిలో గుంతలు చేసి ఎర్రమట్టిని తరలించారని దీనివల్ల తమకు 5 లక్షలు నష్టం జరిగిందని. పది రోజుల క్రితమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ధర్మాపూర్ మాజి సర్పంచ్ తన బంధువైన మధుకర్ రెడ్డి కి మద్దతు తెలిపి మా బావ భూమిని స్వాహా చేసే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. డీఎస్పీ ఏ ఎస్సీ ,ఎమ్మార్వో కు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. మాకు న్యాయం జరగడంలేదని మీడియా ముందుకు వచ్చామని.. ఇలా కూడ న్యాయం చేయకపోతే పోరాటం చేస్తామని తెలిపారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి ని సన్మానిచ్చిన మార్కెట్ ఛైర్మెన్ పల్లెపాగు ప్రశాంత్



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం అజ్జకొల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎనికైనా కృష్ణ వర్ధన్ రెడ్డిని మార్కెట్ చైర్మన్ పాలేపగు ప్రశాంత్ మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోఘనంగా సన్మానిచ్చారు. పల్లెపాగా ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టకాలంలో పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పని చేసిన వ్యక్తి కృష్ వర్ధన్ రెడ్డిఅని అన్నారు. ఇంకా ఎన్నో పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న, టౌన్ అధ్యక్షులు రామ కృష్ణ ,ఉపాధక్షులు వడ్డే కృష్ణ,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ,టీసీ నాగన్న, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, హనుమాన్ రావు, మహేష్ ,వేమన, సత్య శిలా రెడ్డి,గొల్ల శ్రీనివాసులు, సాయి బాబా,కోటేష్, వడ్డే బాలస్వామి,తిరుమలపల్లి రాములు, సంతాన తదితరులు పాల్గొన్నారు.

## డెకథ్లాన్ మొబైల్ యాప్ లో పెట్టుబడి పెట్టించిన వ్యక్తిపై కేసు నమోదు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన సూర్యకుమార్ గత సంవత్సరం డిసెంబర్ నెలలో అమీర్ అనే వ్యక్తి డెకథ్లాన్ మొబైల్ యాప్ గురించి వివరిస్తూ అందులో ఇన్వెస్ట్మెంట్ పెడితే రోజువారి ఆదాయం వస్తుందని నమ్మించి మోసం చేయడంతో అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. గురువారం ఎస్ఐ తెలిపిన వివరాలు డెకథ్లాన్ మొబైల్ యాప్‌లో 1,48,940 రూపాయలు సూర్య కుమార్ పెట్టుబడి పెట్టడని, ఆ యాప్ నుంచి ఎలాంటి ఆదాయం రాకపోవడంతో మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోర్టల్లో రిపోర్ట్ చేయడం చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు, డెకథ్లాన్ యాప్, సైబర్ ఫ్రాడ్స్ గురించి గానీ ఇన్వెస్ట్ చేయమని ఆన్లైన్లో చెప్పినప్పుడు మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాధవరెడ్డి ప్రజలకు సూచించారు.

## బీసీ గర్జన మహా సభను విజయవంతం చేయండి.

### - బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వరంగల్ జిల్లాలోని హన్మకొండ ఆర్ట్స్ కళాశాలలో ఫిబ్రవరి 2న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న బీసీ గర్జన మహాసభను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా జరుగుతున్న బీసీ గర్జన మహా సభకు 33 జిల్లాల నుండి బీసీ లందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి బీసీ తరలివచ్చి విజయవంతం చేయాలని పెద్దయ్య యాదవ్ కోరారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కార్మిక చెందిన కానాపురం మురళీకృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన అనుచరుల ద్వారా అందజేశారు, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేష్ ఆదుకుంటున్నట్లు ఉప్పల మిత్రమండలి సభ్యులు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షులు దారమోని గణేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు ఇప్ప శ్రీనివాసులు, రామకృష్ణ, జగన్, ఏకాంబరం, శివ, అల్లుడు కృష్ణ తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన సంపత్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాజోళి మండల పరిధిలోని ఆయా టిఆర్ఎస్ పార్టీ నాయకులను గురువారం రోజు హైదరాబాదులో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కేపిసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువను కప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ, రాజోలి మండల అధ్యక్షులు దస్తగిరి, జిల్లా కార్యదర్శి ఆ సె ను ఆధ్వర్యంలో, రాజోలి మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి ,మాజీ క్లస్టర్ చైర్మన్ వంక మహేష్ ,హెచ్ డబ్ల్యూ సి ఎస్ మాజీ డైరెక్టర్ కర్రే ఆదన్న ,మాది గుండు సర్పప్ప లు ,సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కప్పుకోవడం జరిగిందని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ,రాజోలి మాజీ ఎంపీపీ నాదానియల్ ,ఆర్టీఎస్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, ఎల్లారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ యందు గురువారం డాక్టర్ తారా సింగ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తార సింగ్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి ఒక సూక్ష్మ క్రిమి ద్వారా వ్యాప్తి చెందుతుందని ఇది పాపము వలన్నానో, శాపములను వలన్నానో, రాదని దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే అంగవైకల్యం ఏర్పడదని,ఈ వ్యాధికి మందులు పూర్తి ఉచితంగా లభిస్తాయి అని, తెలిపారు.ఈ వ్యాధిపై ఎటువంటి అపోహలు అనుమానాలు ఉన్న దగ్గర్లో ఉన్న వైద్య సిబ్బందికి ఎటువంటి అనుమానితులు ఉన్న దగ్గర్లో ఉన్న వైద్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు.అదేవిధంగా విద్యార్థులు మరియు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తో పట్టణంలో ర్యాలీ నిర్వహించి కుష్టి వ్యాధి పై అవగాహన ప్రజలకు కల్పించారు. అనంతరం కుష్టి వ్యాధిపై నిర్మూలన కై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, డిపిఎంవోలు సుకుమార్ రెడ్డి మరియు మధుమోహన్ అదేవిధంగా ఎస్ యు ఓ భీక్ లాల్, పిహెచ్ఎన్ శాంత, సూపర్వైజర్ హనుమంతు, పీహెచ్సీ సిద్ధాపూర్ వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## అచ్చంపేట తాలూకా ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవ అధ్యక్ష ఎన్నిక



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట తాలూకా ఫోటో%డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాటికొండ గిరిని(స్మైలీ ఫోటో స్టూడియో) గురువారం అచ్చంపేట పట్టణంలో జరిగిన పట్టణ ఫోటో స్టూడియో యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోటో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోలంటి భీమాచారి, సీనియర్ ఫోటో గ్రాఫర్ చంద్రమౌళి, ఫౌండర్ గురుస్వామి గౌడ్, మాజీ అధ్యక్షులు కుంభం నారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి వారుగంటి శ్రీనివాస్ సమక్షంలో అచ్చంపేట తాలూకా ఫోటో స్టూడియో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫోటో స్టూడియో యూనియన్ అధ్యక్షుడు తాటికొండ గిరి మాట్లాడుతూ ఫోటోస్టూడియోఅభివృద్ధికి సంక్షేమానికికృషి చేస్తానని అన్నారు.

## పందుల బెడదను అరికట్టాలి



**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** గ్రామంలో పందుల సైర్య విహారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, వాటి బెడదను అరికట్టి రక్షణ కల్పించాలని పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో విచ్చల విడిగా వీధుల్లో పందులు తిరగడంతో పాటు చిన్నారులపైకి వస్తున్నాయని వాటిని వెంటనే ఊర్లో నుంచి బయటకు పంపించాలని గురువారం పంచాయతీ కార్యదర్శికి గ్రావ స్తులు ఫిర్యాదు చేశారు. పందులను గ్రామంలోకి తెచ్చిన సంబంధిత వ్యక్తులకు వెంటనే బయటకు తీసుకెళ్ళాలని ఆదేశాలు ఇచ్చినట్లు పంచాయతీ. కార్యదర్శి తెలిపారు. ఒకవేళ పందులను ఊర్లో నుంచి బయటకు తీసుకెళ్ళకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామస్తులు మిద్దె రాములు, కత్తె ఈశ్వర్, బుచ్చయ్య, శేఖర్, శివ తదితరులు ఉన్నారు.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు కల్వకుర్తి పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రైతు భరోసాకు నేడే చివరి రోజు



**కృష్ణ మేజర్ న్యూస్ :** వ్యవసాయ పెట్టుబడి సహాయం కోసం అర్హులైన రైతులు రైతు భరోసా (రైతు బంధు) కు దరఖాస్తు చేసుకోవాలని మండల ఏఓ సుదర్శన్ గౌడ్ గురువారం పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న రైతన్నలు తేదీ 1 జనవరి 2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అయినా రైతులు అర్హులు అన్నారు. కావున రైతు భరోసా దరఖాస్తుకు నేటీ (శుక్రవారం) తో చివరి రోజు కాబట్టి డిజిటల్ సంతకమైన రైతులు రైతు భరోసా అప్లికేషన్ ఫారం తో పాటు భూమి పట్టా పాసు పుస్తకం, (డిజిటల్ సంతకం అయినా జిరాక్సులు ) ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్ జిరాక్స్ కాపీలను జత చేసి దరఖాస్తుదారులు నేరుగా ఆయా గ్రామాల్లోని గ్రామ విస్తరణ అధికారి (ఏఈఓ) లకు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. గతంలో రైతు భరోసా డబ్బులు పడుతున్న రైతులు ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని వారికి యధావిధిగా పాత అకౌంట్ లోనే నగదు జమ చేయబడుతుందని అన్నారు. కాబట్టి మండలంలోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ పేర్కొన్నారు.

## శివాలయం అభివృద్ధికి విరాళ సేకరణ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నారాయణపేట వ ం డ ల ం జు జా వ్రా ర్ గ్రామంలోని శివాలయం అభివృద్ధి కొరకు శివ స్వాములు విరాళాలను సేకరించారు గురువారం జాజాపూర్ గ్రామంలోని పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలను అందజేశారు ఇందులో భాగంగా వీడికె అశోక్ గౌడ్ 50000 రూపాయలు బంక చంద్రశేఖర్ 11 వేల రూపాయలు కాట్రే కనకప్ప 25 వేల రూపాయలు మందికి ఆనంద్ 5000 రూపాయలు ఎరుకలి నరసింహులు 5000 రూపాయ లతోపాటు మరికొంత మంది తమకు శివాలయ అభివృద్ధికి విరాళాలు అందజేశారు దీంతో గురుస్వామి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడిచినప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని దీంతోపాటు దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు చేశారు ఈ కార్యక్రమంలో శివ స్వాములు నవీన్ గౌడ్ ప్రశాంత్ వెంకటేష్ మహేష్ కనకప్ప లింగప్ప సురేష్ డి శివ నరేందర్ వై శివ లతోపాటు కన్నె స్వాములు పాల్గొన్నారు

## పొలాల్లో చిరుత కలకలం - హైనా అని తేల్చిన అటవీ శాఖ అధికారులు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలో నీ కల్వాల గ్రామంలో బుధవారం రైతులు పొలాల్లో తమ పనిలో నిమగ్నమయి ఉండగా చిరుత పులిని పోలిన జంతువు సంచరించినట్లు రైతులు తెలిపారు. ఆ జంతువు పొలాల్లో తిరుగుతుండగా చూసిన రైతులు భయాందోళనకు గుర్తై గ్రామంలోని ప్రజలకు తెలుపగా గ్రామ పెద్దలు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గురువారం ఉదయం అటవీ శాఖ అధికారులు సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్ మల్లేష్ యాదవ్ లు కల్వాల గ్రామానికి చేరుకుని చిరుతని పోలిన జంతువు తిరిగిన పొలాల్లో వారి బృందం విచారణ చేపట్టారు. అనంతరం ఆ జంతువు తిరిగిన ప్రదేశంలో దాని అడుగులు పరిశీలించి అది చిరుత కాదని, చూడడానికి చిరుత, తోడేలు మాదిరి ఉండే జంతువు హైనా అని తేల్చారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల పొలాల రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుట్ట పైకి వెళ్లే దారిని ఏర్పాటు చేసిన ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాశింనగర్ గ్రామంలో ని ఎర్రగట్టు అంజన్న స్వామి జాతరకు విచ్చేయు భక్తులకు వెళ్లే బాట ఇబ్బందిగా ఉన్నదని గ్రామస్తులు వనపర్తి జిల్లా యువనాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియజేశారు వెంటనే స్పందించిన సాయి యాదవ్ తన సొంత ఖర్చులతో %జేజీబీ% తో గుట్ట పైకి వెళ్లే దారిని వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండ చదును చేశారు. కాశీ నగర్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## టీజీఆర్టీసిఆర్ఎంను కలిసి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు మహదేవన్ గౌడ్



**మదనాపురం మేజర్‌న్యూస్:** వనపర్తి నుండి ఆత్మకూరువైపు వెళ్లే బస్సులను స్కూల్ విద్యార్థుల కొరకు ఉదయం సాయంత్రం రెండుసార్లు వచ్చి పోవాలని మహబూబ్నగర్ ఆర్టీసీ ఆర్ ఎం ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్ఎం సానుకూలంగా స్పందించి వనపర్తి నుండి ఆత్మకూరు వెళ్లే బస్సులను దుప్పల్లి వరకు వచ్చి పోయే విధంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే దుప్పల్లి గ్రామానికి వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ కి సన్మానం




**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి గురువారం అమరచింత సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు హైదరాబాదులోని ఎం. బి. భవన్ లో నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన జాన్ వెస్లీ ని కలిసి నాయకులు శాలువా పూలమాలలు బొకేలు ఇచ్చి సత్కరించారు, అమరచింతకు చెందిన జాన్ వెస్లీ రాష్ట్రస్థాయిలో పదవి దక్కించడం పట్ల హర్షించదగ్గ విషయమని పలువురు నాయకులు పేర్కొన్నారు జాన్ వెస్లీని కలిసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, నాయకులు బి వెంకటేష్ ,ఆర్.ఎన్. రమేష్, ఎస్ అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్, %ూ%. రాజు, రఘు, రాఘవేంద్ర ,మేస్త్రి వెంకటేష్, వెంకటేష్, భక్తరాజు విజయ్, అరుణ్, రవి, నిశాంత్, ఇమానుయేలు. నేపోల్, ఇర్మియ, జాన్, సిపిఎం పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన స్వప్న భాస్కర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో చెందిన కర్రెల స్వప్న భాస్కర్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు బోడోల్ల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక వ్యవసాయం చేశారు అదేవిధంగా షాలిబి కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో బోడోల్ల రాజు చిన్న నాగన్న మన్నెం లక్ష్మయ్య రమేష్ తదితరులు ఉన్నారు

## పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి-తపస్





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గురువారం సంఘ కార్యాలయంలో జరిగిన మహబూబ్నగర్ మండలం కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ మాట్లాడుతూ ,పి ఆర్ సి గడువు దాటి సంవత్సరం పైన అవుతుందని ఇక ఏమాత్రం తాత్సారం చేయకుండా వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను కూడా వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. మహబూబ్నగర్ మండల అధ్యక్షులుగా యుపిఎస్ మాచనపల్లిలో పనిచేస్తున్న వెంకటరెడ్డి ,పిఎస్ బోడబండ తండాలో పనిచేస్తున్న రవికుమార్ లను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయుడు రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ గౌడ్ ,కర్ణాకర్ గౌడ్ ,జిల్లా కోశాధికారి చల్ల రాజమోహన్ రెడ్డి ,చలపతి ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ ,జగదీశ్వర్ రెడ్డి ,రమేష్ ,శివకుమార్ ,శ్రీనివాసులు ,బాబు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులను దొంగిలించిన వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

## - శాంతినగర్ పోలీసులను అభినందించిన ఎస్పీ శ్రీనివాసరావు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** డబ్బులు బ్యాంక్ లో డ్రా చేసుకొని బైక్ పై వస్తున్న వ్యక్తి అటెన్షన్ ని డైవర్షన్ చేసి 100,000/- రూపాయల నగదు దొంగలించిన ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసిన శాంతినగర్ పోలీసులు నిందితుల నుండి 100,000/- రూపాయల నగదు, యూనికాన్ బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి .శ్రీనివాసరావు తెలిపారు గురువారం రోజు జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 21.01.2025 నాడు బాలా సాహెబ్ తండ్రి గోకర్ సాహెబ్, వయసు 70 సం,,లు కులం ముస్లిం, వృతి -వ్యవసాయం , మద్దూరు గ్రామం మానోపాడు మండలం, అను వ్యక్తి శాంతినగర్ లోని యూనియన్ బ్యాంకులో వారు కుదువ పెట్టుకున్న బంగారం ను విడిపించుకోవడానికి గాను లక్ష రూపాయలు తీసుకొని బైక్ పై బ్యాంక్ కు వెళ్ళగా బ్యాంకు అధికారులు టెక్నికల్ సమస్య ఉన్నది అన్ని చెప్పగా తాను తిరిగి ఇంటికి వెళ్దామని అందాజ మధ్యాహ్నం 12:10 గం,,ల సమయంలో ఒక షాపు ముందు బైక్ ఆపి ఉండగా అదే సమయంలో ఒక వ్యక్తి బైక్ పై వచ్చి అడ్రస్ అడగగా,తాను ఆ వ్యక్తికి అడ్రస్ చెప్తుండగా, మరొక వ్యక్తి తన వెనక నుండి బైకు వద్దకు వచ్చి బైక్ ట్యాంక్ కవర్ లో ఉన్న లక్ష రూపాయల డబ్బులను తీసుకొని వెళ్తుండగా ఫిర్యాది పట్టుకోవడానికి ప్రయత్నించగా నిందితుడు తప్పించుకుని పిర్యాదిని అడ్రస్ అడిగిన వ్యక్తి బైక్ పై ఎక్కి ఇద్దరు కలిసి పారిపోయినారు అని, ఇట్టి సంగటనపై చర్య తీసుకొని న్యాయం చేయాలని బాదితుడు ఫిర్యాదు ఇవ్వగా శాంతి నగర్ ఎస్సై సంతోష్ ,క్రైమ్ నం 07/2025 %బ/o 303(2)దీచీూ% గా కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. %ూ%1- పిట్ల శివకుమార్ తండ్రి బాబు, వయస్సు: 40 సంవత్సరాలు, కులం,ఎరుకలి, వృత్తి,డ్రైవర్, గ్రామం తిప్ప కాలనీ, బిట్రగుంట గ్రామం, కావలి, పొట్టి శ్రీరాములు- నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. %ూ%2-(మైనర్) గతం లో కూడా ఇతనిపై అనేక కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. %ూ1,ూ%2, లు కలిసి 23.01.2025 నాడు నల్గొండ జిల్లా హుజూర్ నగర్లో ఇలాగే ఒక వ్యక్తి అటెన్షన్ ని డైవర్షన్ చేసి బైక్ లో ఉన్నటువంటి 1 లక్ష 40 వేల రూపాయలను దొంగలించగ హుజూర్ నగర్ లో కేసు నమోదు అయిందన్నారు. జూన్ నెలలో %ూ%1- కావలి దగ్గర ఫ్యామిలీ డాబా వద్ద నిఘా ఉంచి ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ఎక్కి బ్యాగులో నుండి బంగారు వస్తువులు దొంగలించగ అట్టి విషయంలో కావలి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినదని తెలిపారు. %ూ%1-ఆటో నడపడం ద్వారా వచ్చే ఆదాయం సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తన కొడుకు (మైనర్) %ూ%2-తో కలిసి ఎలాగైనా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని 20.01.2025 నాడు యూనికాన్ బైక్ పై బయలుదేరి ఉదయం అందాజా 12:00 గంటల సమయంలో శాంతినగర్ టౌన్ కు వచ్చి యూనియన్ బ్యాంక్ వద్ద ఉండగా, అక్కడ ఫిర్యాది కవర్లో డబ్బులు పెట్టుకుని బ్యాంకులో నుండి బయటకు వచ్చి తన బైకు పెట్రోల్ ట్యాంక్ కవర్లో డబ్బుల కవరు పెట్టుకొని వెళ్తుండగా, నిందితులు పిర్యాదుని అనుసరిస్తూ బైకుపై అతడి వెనకాల కొంత దూరం వెళ్ళగా అందాజా మధ్యాహ్నం 12:10 గంటల సమయంలో ఒక జ్యువలరీ షాప్ ముందు బైకును ఆపుకొని ఉండగా నిందితుడి కొడుకు (%ూ%2-మైనర్) బైక్ మీద కూర్చొని ఫిర్యాదితో అడ్రస్ అడుగుతూ అతనితో మాట్లాడుతూ ఉండగా, వెంటనే %ూ%1 ఫిర్యాది వెనకాల నుండి బైక్ వద్దకు నడుచుకుంటూ వెళ్ళి బైక్ పెట్రోల్ ట్యాంక్ కవర్ లో ఉన్న డబ్బుల కవర్ ను దొంగలించుకొని వచ్చి బైకు ఎక్కి అక్కడి నుండి తపించుకొన్ని అలంపూర్ చౌరస్తా మీదుగా కర్నూల్ వైపు వెల్లడం జరిగిందన్నారు. యునికాన్ బైక్ (చాసిస్ నెంబర్ ఎం ఈ 4%ఖజ09జ+ఙ8531386) %100,000/- రూపాయల నగదు. నేరము ను చేదించిన వాటిని టి.శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జోగులాంబ గద్వాల జిల్లా వారి ఆదేశాల మేరకు, శ్రీ వై.మోగిలయ్య, డిఎస్పి గద్వాల స్వీయ పర్యవేక్షణలో ,టాటాబాబు సిఐ శాంతినగర్ , సంతోష్ ఎస్సై శాంతినగర్ పిఎస్, ఆద్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి సి సి ,కెమెరాలు, ఇతర సాంకేతిక మరియు నైపుణ్యం ఆదారంగా నిందితులను గుర్తించి నమ్మదగిన సమాచారం మేరకు నిఘా ఉంచగా వారు మళ్ళీ దొంగతనాలు చేసేందుకు శాంతి నగర్ వస్తుండగా మద్దూరు స్టేజి సమీపంలో ఈ రోజు ఉదయం 09:30 గంటల సమయంలో శాంతి నగర్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుండి ఒక యునికాన్ బైక్, 100,000/- రూపాయల నగదు స్వాదినం చేసుకోవడం జరిగింది. ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన సిబ్బంది ప్రసాద్ పిసి-2520, నబీరసూల్ పిసి-2642 ని ,జిల్లా ఎస్ పి ప్రత్యేకంగా అభిన%శీ%ధించారు.

## హామీలను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్ లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహానికి ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని వినతి పత్రాన్ని అందజేసినట్టు వారు కోరారు.ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని మహాత్మ గాంధీ విగ్రహనికి విన్నవించినట్లు తెలిపారు. మహాత్ముని అడుగుజాడలో స్వరాష్ట్రాన్ని సాధించి, వారి ఆశయాలే స్ఫూర్తిగా బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి హామీలు సగమైన నెరవేర్చేలా బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మంగమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఏ రాజు, నాగభూషణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్, చిన్న బాలరాజు, అబ్రహం, జింక రవి, షానవాజ్ ,హోటల్ రాజేష్, తదితరులు పాల్గొన్నరు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం జరిగిందని త్వరగా అమలు చేయాలని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజు తిరుపతయ్య యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మన్యం నాయక్ శేఖర్ ఎండి మతి న్ కాశీనాథ్ వడ్డే గోపాల్ గాజుల శ్రీనివాసులు సత్యనారాయణ తదితరులున్నారు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి -ఎస్ఐ రాముడు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం బొమ్మన్ పాడ్, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాముడు మాట్లాడుతూవిద్యార్థులు చిన్నతనం నుండి రోడ్డు భద్రత నియమాలపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికనుగుణంగా ఇప్పటి నుండే దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులే ఉంటారు కావున బాగా చదువుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, పసుల సుదర్శన్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, శానవాజ్ ఖాన్, పసుల రమాకాంత్ రెడ్డి, శేఖర్, తదితరులు ఉన్నారు.

***గాంధీజీ ఆశయాలతో ముందుకు సాగుదాం***
***– మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి***

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భారత జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి అందించిన ఆదర్శ మార్గాలు ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సూచించిన సత్యం,అహింస, సత్యాగ్రహం మార్గాలను ఆచరించి యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుద్దుస్, కొమ్ము ఆనంద్, మహిళలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

***మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిద్దాం.***
***మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు.***

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దామని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస, శాంతి, మార్గంతోనే దేశానికి స్వతంత్రాన్ని తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని యువత మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం రఘురాం, ఐఎన్టీయూసీ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

***మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కుష్టు వ్యాధిని నిర్మూలించాలి***
***– జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్***

అలంపూర్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ ఆశయం మేరకు కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి, అమరవీరుల స్మారక దినోత్సవంలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కుష్టు బాధితులకు వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలని, సమాజంలో వ్యాధిపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలని అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, ఏ.ఓ వీరభద్రప్ప, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించిన అనంతరం ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దేవేందర్ మాట్లాడుతూ ,దేశానికి ఎంతో సేవలు చేశారని భారతదేశానికి బ్రిటిష్ వాళ్ళు చేసిన ఆటపోట్లను ఎదుర్కొని దేశానికి స్వతంత్రం కొరకు తన ప్రాణాన్ని అంకితం చేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్రం కొరకు మహాత్మా గాంధీ ముందుండి నడిపించిన వ్యక్తి అని బ్రిటిష్ వాళ్లకు వణుకు పుట్టించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో తాను కీలక పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**లింగాల,మేజర్ న్యూస్:** మాతృదేశమైన భారతదేశ స్వాతంత్ర్యానికి మహాత్మ గాంధీజీ చేసిన అహింసాయుత పోరాటం దేశప్రజలకే కాదు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని,గాంధీజీ జీవితం, ఆదర్శాలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలని పలువురు వక్తలు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి లింగాల గురువారం లింగాలలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. జాతి సమగ్రతను,ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు.బ్రిటిష్ పాలనను ఎదురించి పోరాడిన నిరాడంబరుడైన గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని,ఆయన చూపిన బాటలో పయనిస్తూ దేశంలో శాంతిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు ముఖ్తర్,కుర్వ శ్రీశైలం,తరుణ్,బాలరాజు,పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజయ్య,అంబేద్కర్ సంఘం నాయకులు బాలస్వామి, జెసిబి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట** మండలంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు దేశానికి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు కొంకి వెంకటేష్ శివన్న కొంకిరమేష్ వెంకటయ్య మేస్త్రి బాలయ్య కాలిక్ కర్రల శ్రీరాములు ఎండి బాల పీరు కవేల రాములు కొంకలి మల్లేష్ తెలుగు బాలయ్య వెంకటేష్, శ్రీశైలం రవి నాయక్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు

***మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుద్దాం***
***– డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్***
***– కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి కార్యక్రమం***

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్ అన్నారు. మహాత్ముడి






















వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రం అశోక్ టాకీస్ చౌరస్తాలో గురువారం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస ఆయుధంగా సత్యం, ధర్మం , సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని అన్నారు. గాంధీజీ జీవనమే జాతికి సందేశమని అన్నారు. ఈ ప్రజాప్రభుత్వం ఆయన అడుగుజాడల్లో నడుస్తు ప్రతి పేదవాడి పెదాలపైన చిరునవ్వు చూడాలనే సంకల్పంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మూడా చైర్మెన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు షబ్బీర్, ఫయాజ్, సాయిబాబా, అజ్మత్ అలీ, నాగరాజు, రాములు యాదవ్, అవేజ్, ఫహీం , ఫక్రు , శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

***జాతిపిత మహాత్మాగాంధీ 77 వ వర్ధంతికు నివాళులు అర్పించిన రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడాల పర్వతాలు***

**రేవల్లి మేజర్ న్యూస్:** అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా అఖండ భారతావానికి స్వేచ్ఛ స్వాతంత్ర ప్రసాదించిన మహానాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రభోదించిన మన జాతిపిత మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు ఘన నివాళు లర్పించారు. జాతిపిత గాంధీజీ యొక్క బావాలు, త్యాగాలు గుర్తుచేసుకున్నారు. మెరుగైన సమాజం కోసం యువత, దేశ ప్రజలు అయన చూపిన దారిలో నడవాలి అని పర్వతాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, కూరచందు, శానయిపల్లి లింగస్వామి, సిరి మల్లేష్, ఎండీ అజీమ్, జింకల శ్రీను, మ్యాదరామోని మల్లేష్, చాకలి వెంకటస్వామి, అంకురి రాముడు,మ్యాదరామోని బాలయ్య,కుంటోళ్ల బాలయ్య, బోర్ల సుబ్బయ్య, బోర్ల మల్లయ్య, చాకలి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మ గాంధీ 76వవర్ధంతిని పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామం జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ గ్రామస్తులతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే రామరాజ్యమని గ్రామపంచాయతీల ఏర్పాటుకు నాంది పలికిన గాంధీ గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కిషోర్ కుమార్, రామస్వామి, విష్ణుమూర్తి, గోరంట్ల మల్లేష్, నాగులు, కావలి రాములు, కావలి శివ, కొండయ్య, బిక్షపతి నాయక్, జంగయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

***అపర మేధావి.. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ..***

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన సేవలను స్మరిస్తూ కీర్తించారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అహింసనే తన ఆయుధంగా మార్చుకొని తెల్లదొరలను భారతదేశ నుండి తరిమికొట్టిన మహోన్నతమైన వ్యక్తి మన మహాత్మా గాంధీ అని ఎంఎల్ఏ పేర్కొన్నారు ఉప్పు సత్యాగ్రహంతో ప్రజలలో చైతన్య రగిలించి బ్రిటిష్ వారికి కంటిమీద కునుకు్ను లేకుండా చేసిన మహాత్ముడు మనందరికీ ఆదర్శమన్నారు మహాత్ముడి ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని ఆయన సూచించారు

## రైతును రాజును చేద్దాం : ఏఎంసి చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గురువారం మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ హరలింగం అధ్యక్షతన,ట్రేడర్స్,కమిషన్ ఏజెంట్స్ ,దద్వాయిలు, హమాలీలతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని ,రైతులకు గిట్టుబాటు ధర విషయంలో రైతులపై ఎవ్వరు కూడా అలసత్వం వహించకూడదని,రైతు బాగుంటేనే మనందరికీ పని ఉంటుందని,అలాంటి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుంటే, వ్యవసాయం కుంటుపడుతుందని,మన ప్రభుత్వం రైతు పక్షపాతి అని,రైతులకు పంటల సాగుకు24 గంటల విద్యుత్తు అందిస్తుందని, 2లక్షల రుణమాఫీ చేసిందని,సన్నధాన్యానికి 500 రూపాయలను బోనస్ ఇస్తుందని, రైతు భరోసా రూ.12వేలకు ప్రభుత్వం పెంచిందని అన్నారు.మనందరం(ట్రేడర్స్,కమిషన్ ఏజెంట్స్, దద్వాయిలు, హమాలీలు)కూడా రైతుల పక్షాన నిలబడాలి అన్నారు.ఈ సందర్భంగా ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్స్,దద్వాయిలు,హమాలీలు,సంతోషం వ్యక్తం చేశారు,మార్కెట్ చరిత్రలో అందరితో సమావేశం నిర్వహించడం తొలిసారి అని,మా సమస్యలను కూడా చైర్మన్ దృష్టికి తీసుకుపోవడం,అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, జమీరుద్దీన్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ రమేష్,మార్కెట్ యార్డ్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు బాలరాజ్,అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మండలంగా చౌడపూర్



**నవాబుపేట్ మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశముల మేరకు వికారాబాద్ జిల్లాలో కొత్తగా చౌడపూర్ మండలంగా గురువారం ఏర్పాటు జరిగింది. చౌడపూర్ మండలంలో నవాబుపేట్ మండల మునకు చెందిన12 గ్రామ పంచాయతీలతో కూడిన 4ఎంపీటీసీ స్థానాలు కేటాయించటం జరిగింది,ప్రస్తుతం నవాబుపేట్ మండలములో42గ్రామ పంచాయతీలతో కూడిన15 ఎంపిటిసి స్థానాలు మిగిలినాయి,మిగిలి ఉన్న15ఎంపిటిసి స్థానాల యొక్క ముసాయిదా జాబితా,ఫోటో చిత్ర పటమును గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మండలపరిషత్ కార్యాలయం నందు ప్రచురించటం జరిగింది. ఈ విషయంలో ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లయితే ఈరోజు(ఒక్కరోజే) ఎంపిడిఓ తెలుపుటకు అవకాశము ఉన్నది, అభ్యంతరములను వచ్చేనెల ఫిబ్రవరి1,2 తేదీలలో పరిష్కరించి తుది జాబితాను వచ్చేనెల ఫిబ్రవరి3న ప్రకటిస్తామని ఎంపీడీవో జయరాం నాయక్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం - యంఆర్పిఎస్ జిల్లా నాయకులు బంగారయ్య



**లింగాల, మేజర్న్యూస్:** మాదిగలకు న్యాయం కోసం చెస్తున్న ధర్మయుద్ధంలో ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య అన్నారు. ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గురువారం జిల్లా కేంద్రంలో పాల్గొనే సన్నాహక సమావేశానికి యంఆర్పియస్ జిల్లా నాయకులు బంగారయ్య, మండల అధ్యక్షుడు సిద్దయ్య ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే రిజర్వేషన్ ఫలాలు సమానంగా అందుతాయని పిలుపునిస్తూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి గత 30 ఏళ్ళుగా అనేక ఉద్యమాల చేస్తూన్నారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధమైన అని అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం ఉమ్మడిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పాపగంటి బాబు, సీనియర్ నాయకులు సల్వాల నరసింహ, చింతకింది అశోక్, కృష్ణయ్య, రామచంద్ర, శీను, రామకృష్ణ, రామస్వామి తదితరులు బయలుదేరారు.

## పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ నిజాయితితో విధులు నిర్వర్తించి బాధితులకు న్యాయంచేయాలి - ఏఎస్సైలకు, హెడ్ కానిస్టేబుల్ లకు సమీక్షా నిర్వహించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు వనపర్తి జిల్లా అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళతో గురువారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలోని సమావేశ భవనంలో పోలీసు విధులుగురించి మరియు క్రమశిక్షణ తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు.మీరు పోలీస్ కాక పోతే బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలను ఆదరించాలని . పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. . ప్రతిఒక్కరూ క్రమశిక్షణ , నిబద్దతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీస్ కు, మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్సై, శివకుమార్, జిల్లాలోని ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం : యంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము ఆనంద్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మాదిగలకు న్యాయం కోసం చెస్తున్న ధర్మయుద్ధంలో ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ కొమ్ము ఆనంద్ అన్నారు. ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గురువారం జిల్లా కేంద్రంలో పాల్గొనే సన్నాహక సమావేశానికి యంఆర్పియస్ మండల అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే రిజర్వేషన్ ఫలాలు సమానంగా అందుతాయని పిలుపునిస్తూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి గత 30 ఏళ్ళుగా అనేక ఉద్యమాల చేస్తూన్నారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధమైన అని అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం ఉమ్మడిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము ఆనంద్ గుగ్గిల ప్రకాష్ రెడ్డపాకుల రమేష్ మల్లేష్ బాబు తదితరులు బయలుదేరారు.

## ఆంజనేయ స్వామి వారి గుడిలో అసంఘిక కార్యక్రమం, భక్తుల ఆందోళన



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని తలుపునూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఊహించని విధంగా అసంఘిక కార్యక్రమం జరిగింది. గుళ్లో మద్యం సీసాలు, మాంసం ముక్కలు, సిగరెట్లు తాగి గుడి ఆవరణంలో వేసి అపవిత్రం చేసి వెళ్లిపోయారు. ఉదయాన్నే గ్రామస్తులు ఈ దృశ్యాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న దృశ్యాన్ని చూస్తే కనీసం 10 మంది దాకా ఉండొచ్చని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీరాముని పై ఎంతో రామ భక్తిని, విజయ ప్రదాతగా, హిందూ ధర్మంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే వానర దేవుడైన శ్రీ ఆంజనేయ స్వామిని స్మరించుకుంటూ, ఆయనను ఆరాధించేందుకు వ్రతాలు, పూజలు, మాలలు ధరిస్తారు. ఇంతటి పవిత్రమైన ఆలయంలో ఇలా జరగడం ఏంటని గ్రామస్తులు, భక్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామంలో మత సమరస్యని చెడగొట్టే విధంగా పవిత్రమైన దేవాలయంలో ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా, దీనిపై విచారణ జరిపి ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదంతా ఎవరి చేశారా అని కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## పంటలకు జీవ ఎరువులు వినియోగించడం శ్రేష్టకరం : మండల వ్యవసాయ అధికారి అరవింద్



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులందరూ పంటలు సాగు చేస్తున్న భూములకు జీవ ఎరువులను వాడకం వల్ల చాలా లాభాలు ఉన్నావని మండల వ్యవసాయ అధికారి అరవింద్ తెలిపారు. గురువారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు అమలయ్యే పథకాల గురించి సమావేశమయ్యారు. సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్నికి అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, పిఎం కిసాన్ పథకాల గూర్చి రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు పండిస్తున్న పంటలకు రసాయనిక ఎరువులను వాడకం తగ్గించి జీవనరుల వాడకం పెంచాలని రైతులకు సూచించారు. జీవనరుల ఎరువులు పాస్ఫోర్ట్ సాల్యుబలైజింగ్ బ్యాక్టీరియా బయో ఫెర్టిలైజర్ ఎరువులను రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



**నర్వ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గం తొలి శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు నర్వ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తి అయిన, ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, మీరు ఇచ్చిన 420 హామీలు ఏ ఒక్క హామీ కూడా అమలు కానందున ఈరోజు నర్వ మండల లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగిందని, నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినారు.

## విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం



**కోస్గి మేజర్ న్యూస్:** అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ సొసైటీ,లయన్స్ క్లబ్ కోస్గి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించినట్లు మండల తహశీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొత్తం 225 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈకార్యక్రమంలోఎంపీడీఓ శ్రీధర్,జిల్లా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ నటరాజ్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పూర్ణ చంద్ర యాదవ్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,లయన్స్ క్లబ్ కోశాధికారి కృష్ణ గౌడ్,లయన్స్ క్లబ్ కార్యదర్శి మహేందర్ గౌడ్,లయన్స్ సభ్యులు కోటల శంకర్,బెజ్జు వెంకట్ రాములు,సురేష్ గౌడ్,కెణం శశిధర్,వెన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### - మహాత్మా గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం అందించిన భీఆర్ఎస్ నాయకులు



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఇంతవరకు సంక్షేమ పథకాలు అమలు కాలేదని వెంటనే ప్రజలకు అమలు చేసి ఆదుకోవాలని భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తెలిపారు. భీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలో ఉన్న వివేకానంద చౌరస్తాలో భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలుపుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి, టీ.రాము,కర్ణాకర్ రెడ్డి, షమీం, నారాయణ గౌడ్, టీవీ కాజా, వాసు రాథోడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రాజు, పులి నర్సింలు , మోహిన్ ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మందపై దూసుకెళ్లిన డీసీఎం వాహనం

### - 8 గొర్రెలు మృతి మృతి- పలు గొర్రెలకు తీవ్ర గాయాలు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి నుంచి యాపట్ల వెళ్లే మార్గంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 గొర్రెలు మృతి సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు బాలపీరు తెలిపిన వివరాల ప్రకారం కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామంలో నుంచి సుమారు 200 గొర్రెలను మేత కోసం రోడ్డుపై లింగాల వైపు తరలిస్తున్నట్లు తెలిపారు. లింగాల నుంచి వరి ధాన్యం నింపుకొని గొర్రెల మందకు ఎదురుగావస్తున్న డీసీఎం వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అదుపుతప్పి గొర్రెల మందపై దూసుకు వచ్చిందని వెల్లడించారు. ఈ ఘటనలో 8 గొర్రెల మృతిచెందగా పలు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయని సుమారు ఒక లక్షల 50 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు. ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## పిహెచ్సిలో కుష్టు వ్యాధి దినోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జాతీయ లెప్రసీ నివారణ దినోత్సవాన్ని,గాంధీ వర్ధంతి పురస్కరించుకొని నవాబుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుష్టు వ్యాధి దినోత్సవ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ వైద్య సిబ్బంది,ప్రజల చేత లెప్రసీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈవ్యాధి పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని,ముందుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే నయమైతుందని,ప్రజలలో ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు రాగి రంగు మచ్చలు అనుమానిత మచ్చలు ఉంటే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చూయించుకోవాలని,మహాత్మా గాంధీ తన ఆశ్రమంలో లెప్రసీ రోగులను ఆదరించి ఆశ్రమంలో చేర్చుకొని స్వయంగా ఆయనే డ్రెస్సింగ్ చేసేవారని,అందుకే ఆయన స్వర్గస్తులైన రోజున"యాంటీ లేప్రోసి డే గా"జరుపుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కు ధీటుగా పదిలో ఫలితాలు సాధించాలి - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో పదవతరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యను అందిస్తాం అని కార్పొరేట్ విద్యాసంస్థల అధినేతలతో ఛాలెంజ్ చేశానని, అందుకు అనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే డా వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల సుమారు 3500 మంది విద్యార్థులకు ఒక్కక్కరికి నాలుగు డిజిటల్ బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎంతో కష్టపడి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉన్న ఎకరమో, అర ఎకరమో అమ్మి పెడుతున్న ఈ రోజుల్లో సరైన విద్యా ప్రమాణాలు అందిస్తే ప్రభుత్వ పాఠశాలలలో కూడా మెరుగైన ఫలితాలు సాధించొచ్చని ఆయన అన్నారు. తన సొంత ఖర్చు తో డిజిటల్ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే సమయంలో వినడం కంటే ఈ డిజిటల్ మెటీరియల్ ద్వారా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే అందుకు సంబంధించిన వీడియో మీ మొబైల్ లో ప్లే అవుతుందని, పాఠాలు వింటే 25 శాతం మాత్రమే అర్థమవుతుందని, అందుకు సంబంధించిన వీడియోలు వింటూ చూస్తే చూస్తే 45 నుండి 50 శాతం శాతం అర్థమవుతుందని ఉన్నారు. డిజిటల్ మెటీరియల్ సంబంధించి స్క్రీన్ పై ప్రదర్శించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలోకి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చాలతో, విద్యార్థులు పూలు చల్లుతూఆహ్వానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్టేజి పైకి రాగానే ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు అందరూ గాంధీజీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో మల్లారెడ్డి, విద్యాధికారి గోవిందరాజ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యూత్ జనరల్ సెక్రెటరీ శివాంత్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, వివేకవర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, అశోక్, జగదీశ్వర్ రెడ్డి, రవికుమార్, నర్సింలు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకై సీసీ కెమెరాలు పెట్టుకోవాలి ఎస్సై. బి. సురేష్.



**అమరచింత, మేజర్ న్యూస్:** నేరాల నియంత్రణకై గ్రామాలలో తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టుకుని పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని గ్రామస్తులకు ఎస్సై. బి. సురేష్ కోరారు. గురువారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న దొంగతనాలను, దోపిడీలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతావని గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులందరూ తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టుకోవాలని కోరారు. గ్రామస్తులందరూ స్పందిస్తూ తక్షణమే గ్రామంలో తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు. ఎస్సై సురేష్ సమక్షంలోనే గ్రామస్తులందరూ ఒక లక్ష రూపాయలను ఇస్తున్నట్లు ప్రకటించారు. గ్రామస్తుల తీసుకున్న నిర్ణయాన్ని సురేష్ గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

## పిఎం శ్రీ పథకంలో భాగంగా కొన్నూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన వనపర్తి బాలికల పాఠశాల విద్యార్థినులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం, కొన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను వనపర్తి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు వారి%శ్రీ% జిహెచ్ఎం ఉమాదేవి ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ, విద్యార్థినిల బృందం మొత్తం 55 మంది ఈరోజు సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులతో వనపర్తి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు ముఖాముఖి ద్వారా నాలెడ్జ్ షేరింగ్, అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది. అదేవిధంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎన్సిసి, ఎన్జిసి, ఆర్ట్, క్రాఫ్ట్, పిరమిడ్స్, ప్రయోగాలు, వంటి వివిధ అంశాలపై వనపర్తి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు మరియు కొన్నూరు పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. వనపర్తి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు మరియు కొన్నూరు హై స్కూల్ విద్యార్థులు కొత్త కొత్త విషయాలు తెలియని అంశాలు ఒకరి ద్వారా ఒకరు చాలా నేర్చుకున్నామని ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు వనపర్తి బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి మరియు వనపర్తి కొన్నూరు పాఠశాలల ఉపాధ్యాయులు పద్మ, వీరేశం, మోహన్ బాబు, రవికుమార్, సురేష్ రెడ్డి, గోపాల్, అలీం,రమేష్ , వెంకటేశ్వర నాయక్, నరహరి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ముగిసిన వేలం డిసిఆర్బి డీఎస్పీఉమామహేశ్వరరావు

### - టెండర్ దారుల సమక్షంలో పాత సామానుల వేలం...



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో టైర్లు, ట్యూబులు, వాహనాల బ్యాటరీల వేలం పారదర్శంగా నిర్వహించినట్లు డిసిఆర్బి . డిఎస్పీ, ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం రోజు డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ, సునందన ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో పాత వస్తువులు పాతజనరేటర్లు, కంప్యూటర్లు, ట్యాబ్ లు, ఐరన్ బీరువాలు, ఐరన్ ర్యాక్ లు, ఐరన్ మంచాలు, ఐరన్ బెంచీలు, ఐరన్ కుర్చీలు, ఫైబర్ కుర్చీలు, ఉడ్ టేబుళ్లు, పోలీసు పాత టెంట్లు, బ్యాటరీలు వివిధ రకాల (స్క్రాబ్)కు వేలం నిర్వహించారు. ఈ వేలంలో 35 మంది టెండర్ దారులు వేలంలో పాల్గొనగా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా వేలం నిర్వహించగా వనపర్తి పట్టణానికి చెందిన కరీం రూ. 1,33,00/- వీటిని దక్కించుకున్నట్లు ఆయన వివరించారు.ఈ వేలం పాటలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, కమ్యూనికేషన్ ఎస్సై, అతీక్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దుం భారీ, జిల్లా పోలీసు కార్యాలయం స్టోర్, అసిస్టెంట్స్, సుదర్శన్,భరత్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్** వనపర్తి జిల్లా కేంద్రం 23వ వార్డులో మరణించిన నక్క లింగన్న కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 23వ వార్డు కు చెందిన నక్క లింగన్న ఈరోజు మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జానంపేట నాగరాజు, సింగోటం నాయుడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య, ఏఆర్ గౌడ్,చీర్ల రాజేష్, గుణగంటి తిరుపతయ్య, జాంగిర్, అస్లాం,వసీం అందరు కలిసి నక్క లింగన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన నర్సన్ గౌడ్ కి ,సీఎంఆర్ఎఫ్ ద్వారా 13,500/- రూపాయల చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అందించారు. గురువారం అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల కేంద్రానికి చెందిన నాగేష్ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.12,000/- రూపాయల చెక్కును అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేతో పాటు పరమేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, షబ్బీర్, శేఖర్, శ్రీహరి, కిషోర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మెనూ ప్రమాణాలను పాటించాలి : మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన లింగాల లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని రైస్ స్టాక్ పాయింట్ ను, తరగతి గదుల పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత పరిశీలించారు. విద్యార్థినిలు ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకొని వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చూడాలని సూచించారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది .పాఠశాల పరిసరాల శుభ్రత గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల



**మహబూబ్‌నగర్ పీయు మేజర్‌న్యూస్:** 1, 3 మరియు 5రెగ్యులర్ ,బ్యాక్లాగ్,నవంబర్ /-డిసెంబర్-2024 పరీక్షల ఫలితాలను పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. ఎన్. శ్రీనివాసులు ,మరియు రిజిస్ట్రార్ ఆచార్య డి.చెన్నప్ప గురువారం విడుదల చేశారు. 1వ సెమిస్టర్‌కు 19662 విద్యార్థులు హాజరవగా ఉత్తీర్ణులు 6411, ప్రమోట్ 13202,మాల్ ప్రాక్టీస్-49.రెండవ సెమిస్టర్‌కు 15444 హాజరవగా పాస్ 5830,9589 ప్రమోట్ కాగా మాల్ప్రాక్టీస్ 25.మూడవ సెమిస్టర్కు 11343 హాజరవగా, పాస్ 5537, ప్రమోట్ 5793,మాల్ప్రాక్టీస్ 13 ఆచార్య జీ.ఎన్. శ్రీనివాసులు,రిజిస్ట్రార్ ఆచార్యడి. చెన్నప్పఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ, విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు ఇతర సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసి ఫలితాలు మరింత మెరుగుపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి చంద్రకిరణ్, శాంతి ప్రియ అజ్మేర్, విజయ లక్ష్మి, పాల్గొన్నారు. రాజ్ కుమార్, డా మధుసూదన్ రెడ్డి, అరుంధతి రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పరీక్షల పునర్మూల్యాంకనముకు దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు ఫిబ్రవరి -10 తేదీ లోపు వారి కళాశాలలో దరఖాస్తు చేసుకోవాడాలన్నారు.పునర్మూల్యాంకన నమునా దరఖాస్తు పత్రం మరియు పరీక్షా ఫలితాల పూర్తి వివరాలు www.polamuruuniversity.comలో పొందవచ్చని తెలిపారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య అధికారులకు ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, నులిపురుగుల నిర్మూలన కోసం పిల్లలందరికీ అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను వేయించాలని సూచించారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం టాబ్లెట్, రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ బాగా నూరి మీకు చాలా అన్నారు. మూడు నుండి 19 సంవత్సరాల వరకు గల పిల్లలకు ఒక టాబ్లెట్ మింగించాలని తెలిపారు. జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు ఒక లక్ష 62 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో పర్యవేక్షించి, పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు బాధ్యతగా అందించాలని సూచించారు. అనంతరం శిశు మరణాలపై సమీక్ష నిర్వహించి మరణాలకు గల కారణాలు, విశ్లేషణను పరిశీలించారు. ధరూర్, గట్టు, క్యాథూర్ ప్రాంతాల్లో మరణాల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి, ఈ మూడు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి నివేదికను స్పష్టంగా సమర్పించాలని అధికారులకు సూచించారు. అలాగే, నివారించగలిగిన, నివారించలేని మరణాల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఒక్క శిశువు మరణించకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ వినోద్ కుమార్ , జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద, మెడికల్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు ఓ మహాత్మా

### - కాంగ్రెసు 420 దొంగ హామీలకు 420 రోజులు పూర్తి అంటూ విమర్శ
### - మహాత్మ గాంధికి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు. ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు.. ఈ చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించు.. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు..ఓ మహాత్మా మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం అంటూ నియోజకవర్గంలోని అన్ని మండలాలో భారసా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు యస్. రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం మహాత్మా గాంధీకి గురువారం వినతి పత్రం సమర్పించారు. గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు. మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ఎండగట్టాలి అని పిలుపు నిచ్చారు 420 హామీలను నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము అన్నారు. ఇట్టి కార్యక్రమములో బి ఆర్ ఎస్ పట్టణ మండలాల అధ్యక్షులు, పట్టణ మండల కమిటీ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అందరూ కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ లు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్ముడు సూచించిన శాంతి, అహింస మార్గాలను ఎంచుకొని మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు. మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు మహేందర్రెడ్డి, అరుణ్ కుమార్, శ్యామ్, ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణు, హనుమంతు, తౌఫిక్, అశ్వక్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం ప్రారంభించిన తిరుపతి రెడ్డి



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** నూతనంగా ఏర్పాటైన కొత్తపల్లి మండలంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ కాంగ్రెస్ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తపల్లి మండలాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, %ూాజూ% చైర్మెన్ నర్సిములు, ,మాజీ సర్పంచ్ దుప్పటిగట్టు వెంకటేష్, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎం చెన్నయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757